RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ తల్లి
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:55 WEDNESDAY,JULY 23,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :55 గురువారం, జూలై 23, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# నన్ను దెబ్బతీసేందుకు బీఆర్ఎస్, బీజేపీల కుట్ర

## కొడంగల్‌లో రేవంత్ రెడ్డి

- కొడంగల్ లో ఎస్ఐఆర్ ఫారమ్ స్వయంగా నింపిన రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్‌కు ఓటేసిన వారి ఓట్లను తొలగించే ప్రక్రియలో బీఆర్ఎస్, బీజేపీ ఉన్నాయని విమర్శ
- కుట్రదారులకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపు

తెలంగాణ పత్రిక : బీఆర్ఎస్, బీజేపీల తప్పులను ప్రశ్నిస్తున్నందుకే తనను రాజకీయంగా దెబ్బతీయడానికి ఆ రెండు పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఆయన, తన ఫారమ్‌ను స్వయంగా నింపి అధికారులకు అందజేశారు. బూత్ లెవెల్ ఏజెంట్లతో మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై విమర్శలు గుప్పించారు. ఈ రెండు పార్టీలు పైకి వేరువేరుగా కనిపించినా, ఆ పార్టీల లక్ష్యం మాత్రం ఒకటేనని ఆరోపించారు. మిగతా2లో



## ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయండి

ప్రధాని మోదీ జోక్యం చేసుకుని ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి 2
యువత హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టీకరణ



## చేనేత కళాకారుడు నేసింది చీర కాదు..! దేశం మెచ్చిన కళాఖండం..
## వరించిన జాతీయ పురస్కారం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఒకరు బ్రష్‌తో బొమ్మలు వేస్తారు... మరొకరు ఉలితో శిల్పాలు చెక్కుతారు... కానీ ఈ కళాకారుడు మాత్రం నూలు పోగులతో చరిత్రనే నేసాడు..! ఒక చీరను కాదు... భారతీయ సంస్కృతిని మగ్గంపై ఆవిష్కరించాడు..! చేనేత కళ అంతరించిపోతుందనుకుంటున్న వేళ... చేనేత చావదు... ప్రతిభకు సరిహద్దులు లేవు అని నిరూపించాడు మిగతా2లో

## చీర కొనివ్వలేదని..
### భర్తను కుక్కర్‌తో కొట్టి చంపిన భార్య.!

గత కొంత కాలంగా దేశవ్యాప్తంగా వెలుగు చూస్తున్న సంఘటనలు తీవ్ర కలకం రేపుతున్నాయి. చిన్న చిన్న కారణాలతోనే భార్యలు కట్టుకున్న భర్తలను నిర్ధాక్ష్యణ్యంగా చంపేస్తున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే మహారాష్ట్రలో వెలుగు చూసింది. 2

## 56 కోట్లతో వివిధ విద్యుత్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

-ఎల్ నినో' సవాలును సమర్థంగా ఎదుర్కొంటున్న తెలంగాణ విద్యుత్ వ్యవస్థ..
-53 లక్షల కుటుంబాల బిల్లుల మొత్తాన్ని చెల్లిస్తున్న ఆర్థిక శాఖ..
-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ పై సమీక్ష..



తెలంగాణ పత్రిక : 'ఎల్ నినో' ప్రతికూల ప్రభావంతో వర్షాకాలంలోనూ వేసవిని తలపించే స్థాయిలో విద్యుత్ డిమాండ్ పెరగడం, మరోవైపు జలాశయాల్లో నీటి లభ్యత తగ్గిపోవడంతో జలవిద్యుత్ ఉత్పత్తి గణనీయంగా పడిపోవడం 2లో



## రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపుమళ్లాలి

జులై 23 తెలంగాణ పత్రిక : వర్షాభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యమ్నయ పంటలను పండించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వరి, మిర్చికి బదులుగా ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు, పప్పుధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టాలనని సూచించారు. రాజీవ్ కాలువ ద్వారా గోదావరి జలాలను తిరిగి ఖమ్మం వైపు మళ్ళించే వినూత్న ప్రయోగం జరుగుతుందన్నారు. 2లో



## బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్

- కరీంనగర్‌లోని బండి సంజయ్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ యత్నం 2
- హైదరాబాద్ లో గాంధీ భవన్ ను ముట్టించేందుకు బీజేపీ శ్రేణుల యత్నం

## 10 ఏళ్లలో 152 పేపర్ లీక్‌లు ఒక్కరికీ శిక్ష లేదు



7.5 కోట్ల విద్యార్థులు ప్రభావితమయ్యారని వ్యాఖ్య
ఒక్క కేసులోనూ శిక్ష పడలేదని విమర్శ
విద్యార్థుల డిమాండ్లు సమంజసమేనంటూ మద్దతు
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్

తెలంగాణపత్రిక: నీట్ ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశ విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని, దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని మిగతా2లో

## తెలంగాణ రైతులకు కేంద్రం గుడ్ న్యూస్




-రబీకి సంబంధించి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లకు ఆమోదం
-సేకరించే ధాన్యం 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంపు
-ప్రధాని మోదీకి కృతజ్ఞత తెలిపిన కేంద్రమంత్రులు

## గిగ్ వర్కర్లు, క్యాబ్ డ్రైవర్ల కష్టాలపై కవిత ఆవేదన

-ఆదాయం కుటుంబ ఖర్చులకు కూడా సరిపోవడం లేదని ఆవేదన 2
-వీరంతా నిరసనబాట పట్టే అవకాశం ఉందని హెచ్చరిక





## సెల్ఫీల మోజులో ప్రాణాలపైకి తెచ్చుకోవద్దు

- ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీతక్క
- ములుగు జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు మంత్రి సూచనలు
- జలపాతాల వద్ద బ్యారికేడ్లను దాటవద్దని హెచ్చరిక

తెలంగాణ పత్రిక : తెలంగాణలోని ములుగు జిల్లా ప్రకృతి రమణీయతను ఆస్వాదించేందుకు వచ్చే పర్యాటకులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వాగతం పలుకుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆమె, అక్కడి నుంచే పర్యాటకుల భద్రతను మిగతా2లో

# ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయండి

నీట్ పేపర్ లీకేజీ వివాదంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. యువత హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను బాధ్యతల నుంచి తొలగించలేకపోతే, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన పదవికి రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మోదీని గద్దె దించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు తన నియోజకవర్గం నుంచే ప్రతిన బూనుతున్నానని ఆయన వెల్లడించారు. బీజేపీ గాడ్సే వారసత్వానికి ప్రతీక అయితే, కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్న వారసత్వం కలిగిన పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు. నరేంద్ర మోదీ, ధర్మేంద్ర ప్రధాన్ కలిసి ఈ దేశాన్ని దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారని రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో వారిని ఏమాత్రం విజయం సాధించనివ్వబోమని హెచ్చరించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో వీధుల నుంచి పార్లమెంటు వరకు పోరాటం సాగించి బీజేపీని ఓడిస్తామన్నారు. యువత భవితవ్యంతో, దేశ భవిష్యత్తుతో మోదీ చెలగాటమాడుతున్నారని ఆయన మండిపడ్డారు. నీట్ పరీక్షలో చోటుచేసుకున్న అక్రమాలపై నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు ఇతర విపక్షాలు కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఈ పరిణామాల వల్ల విద్యార్థులు మానసికంగా, విద్యాపరంగా తీవ్రంగా నష్టపోతున్నారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థపై ప్రజలకు తిరిగి నమ్మకం కలిగించాలంటే తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలంటూ ఇప్పటికే పలు వర్గాల నుంచి డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. పరీక్షల నిర్వహణలో లోపాలు జరిగాయని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించి, భవిష్యత్తులో సంస్కరణలు చేపడతామని ప్రకటించినప్పటికీ, విపక్షాలు మాత్రం కేంద్ర మంత్రిపై వేటు వేయాల్సిందేనని పట్టుబడుతున్నాయి.

# 10 ఏళ్లలో 152 పేపర్ లీక్‌లు.. ఒక్కరికీ శిక్ష లేదు

వారి కుటుంబాలు ప్రభావితమయ్యాయని తెలిపారు. అయితే ఇప్పటి వరకు ఒక్కరికీ శిక్ష పడలేదని విమర్శించారు. ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన రాహుల్, ప్రశ్నపత్రాల లీక్‌లపై నిరసన తెలుపుతున్న విద్యార్థుల డిమాండ్లు పూర్తిగా సమంజసమైనవేనన్నారు. వారి గొంతు నొక్కేందుకు ప్రభుత్వం బలప్రయోగానికి దిగుతోందని ఆరోపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అవినీతిపరుడు, అసమర్థుడని విమర్శిస్తూ ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ మూడు ప్రధాన డిమాండ్లను కేంద్రం ముందు ఉంచారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని, నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకల బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ మొత్తం వ్యవహారంపై ప్రధానమంత్రి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి, కుటుంబాలు రూ.లక్షలు ఖర్చు చేసినా ప్రశ్నపత్రాల లీక్‌ల కారణంగా వారి భవిష్యత్తు దెబ్బతింటోందని రాహుల్ అన్నారు. ఈ పరిస్థితుల్లో సాధారణ కుటుంబాలకు చెందిన విద్యార్థులు నష్టపోతుండగా, ప్రత్యేక అవకాశాలు ఉన్నవారికే ప్రయోజనం చేకూరుతోందని ఆరోపించారు.

# తెలంగాణ రైతులకు కేంద్రం గుడ్ న్యూస్

తెలంగాణ రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలో అదనపు పరిమాణంలో వరి ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా మరో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఆమోదం తెలిపింది. సవరించిన అంచనాల ప్రకారం, మొత్తం సేకరణ పరిమితిని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ధాన్యం కొనుగోలు కోటాను పెంచినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత సులభతరం కానుంది. దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించడమే కాకుండా, ధాన్యం నిల్వ, రవాణా పరంగా ఎదురయ్యే సవాళ్లు కూడా తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు. వరి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ కీలక రాష్ట్రాల్లో ఒకటిగా ఉంది. కేంద్రం నుంచి ఇలాంటి సానుకూల నిర్ణయం వెలువడటం వల్ల మార్కెట్లు స్థిరంగా ఉండే అవకాశం ఉంది. ఫలితంగా రైతులు ఆందోళనతో తమ పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి తలెత్తదు. ప్రస్తుత సీజన్‌లో రైతులకు మేలు చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. అదనపు ధాన్యం సేకరణ ప్రక్రియ, గడువు తదితర అంశాలపై త్వరలోనే పూర్తిస్థాయి స్పష్టత రానుంది.

# రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలి

వరి, మిర్చికి బదులుగా ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు, పప్పుధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టాలనని సూచించారు. రాజీవ్ కాలువ ద్వారా గోదావరి జలాలను తిరిగి ఖమ్మం వైపు మళ్ళించే వినూత్న ప్రయోగం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి వి. వెంకటాయ పాలెం డీవ్‌కట్ వద్ద గోదావరి జలాల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున ప్రతి చుక్క నీటిని జాగ్రత్తగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టర్ సూచించిన విధంగా రైతులు ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. ఏప్రిల్ 2026 నుంచే అధికారులు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్న ప్పటికీ రైతులు వరి సాగుపై పట్టుబడితే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. 1977లో వచ్చిన కరువు కంటే ప్రస్తుతం వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న సూపర్ ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశముందని అన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో దీని ప్రభావం పెరిగి భూగర్భ జలాలు మరింత తగ్గే అవకాశం ఉందని, త్రాగునీటి పరిరక్షణపై అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఖమ్మం జిల్లాకు కృష్ణా జలాలు మాత్రమే సరిపోవని, దశాబ్దాలుగా గోదావరి జలాలను తీసుకురావాలనే ప్రజల ఆకాంక్ష ఉందన్నారు. గత ప్రభుత్వంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించి, శ్రీరాముడి పేరుతో 'సీతారామ' ప్రాజెక్టుగా నామకరణం చేశామని అన్నారు. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు జిల్లాకు అందుతున్నాయని చెప్పారు. ఇంజినీర్ల సూచనల మేరకు వైరాకు తరలించిన గోదావరి నీటిని రాజీవ్ కాలువ షట్టర్లు మూసివేసి తిరిగి ఖమ్మం వైపు మళ్లించే ప్రయోగం జరుగుతోందన్నారు. సుమారు 90 కోట్లతో నిర్మించిన రాజీవ్ కాలువ వల్ల రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఏర్పడిందని, ఇది సాగునీటి రంగంలో విశేష విజయమని పేర్కొన్నారు.

## చేనేత కళాకారుడు నేసింది చీర కాదు..! దేశం మెచ్చిన కళాఖండం.. వరించిన జాతీయ పురస్కారం..

ఆ కార్మికుడికి జాతీయ చేనేత పురస్కారం వరించింది. ఆ కార్మికుడు ఎవరో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. చేనేత కళాకారుల నైపుణ్యానికి.. వస్త్ర పరిశ్రమకు పెట్టింది పేరు ఉమ్మడి నల్లగొండ జిల్లా. ఖండాంతర ఖ్యాతి ఆర్జించిన చేనేత ఇక్కత్ వస్త్రాలకు ప్రసిద్ధి. సృజనాత్మకత, నూతన డిజైన్లతో చేనేత వస్త్రాల తయారీతో తమదైన ప్రత్యేకతను ఏళ్లుగా చాటుతూ చేనేత కార్మికులు అద్భుతాలు సృష్టిస్తున్నారు. అద్భుత పని తీరుతో తమ పూర్వీకుల వారసత్వాన్ని నేటి చేనేత కార్మికులు కొనసాగిస్తున్నారు. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ కు చెందిన గంజి వెంకటేష్ చేనేత కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు. పదో తరగతి వరకు చదువుకున్న వెంకటేష్.. వారసత్వంగా చేనేత వృత్తిలో కొనసాగుతూ తండ్రి బిక్షపతి నుంచి చేనేతలో మెళకువలు నేర్చుకున్నారు. 34 ఏళ్లుగా ఈ వృత్తినే కొనసాగిస్తూ తన ప్రతిభను చాటుకుంటున్నారు. తన అద్భుతమైన కళా నైపుణ్యంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. వస్త్ర ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు ఉన్న ఇక్కత్ పద్ధతిలో మగ్గంపై చేతితో నూలు పోగుల్లో తెలంగాణ సంస్కృతి ఆవిష్కరించేలా చీరను నేయాలని వెంకటేష్ భావించాడు. ఈ చీరలో ప్రకృతిలోని ఇళ్లు, గుడారాలు, బాతులు, కుందేళ్లు, నీటి గుర్రం, చేపలు, పడవ, సీతాకోక చిలుకలు, పక్షులు వంటి పలు జీవాలు అద్భుతంగా చోటు దక్కించుకున్నాయి. ఆరు నెలల పాటు శ్రమించి గ్రాఫ్ పేపర్‌పై ఈ డిజైన్‌ను ఆయన రూపొందించారు. 15 నెలల పాటు శ్రమించి 'ఇక్కత్' డిజైన్ తో ఆరు గజాల ప్రత్యేక పట్టు చీరను రూపొందించారు. ఈ చీర తయారీలో ఎలాంటి రసాయనాలు వాడకుండా ప్రకృతి నుంచి సేకరించిన రంగులనే వాడుకున్నారు. టీ పొడి, కొత్తిమీర, పుదీనా, కాచు, మంజిష్ట తదితర వస్తువులతో రంగులను తయారు చేశారు.

**300కు పైగా రంగుల చిటికిల కలయిక..**

గ్రాఫ్‌కు అనుగుణంగా టై అండ్ డై పద్ధతిలో మల్బరీ పట్టు దారానికి 300 కొయ్యల చిటికికి రంగులద్దేందుకు ఎనిమిది నెలల సమయం పట్టింది. నెల రోజుల పాటు మగ్గంపై ఒక్కో పోగునూ అల్లి ఈ ప్రకృతి దృశ్యాన్ని చీరపై కళాత్మకంగా ఆవిష్కరించారు. ఈ చీరపై గ్రామీణ జీవనం... గుడులు... బతుకమ్మ... కుండలు... పల్లె సంస్కృతి... తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ఎన్నో అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. ఇది వస్త్రం కాదు... నూలుతో గీసిన పెయింటింగ్. ప్రతి రంగు వెనుక ఓ లెక్క... ప్రతి డిజైన్ వెనుక ఓ కథ... ప్రతి అంగుళం వెనుక ఓ కళాకారుడి చెమట ఉంది."

**వెంకటేష్ కు జాతీయ పురస్కారం...**

ప్రకృతిలోని జీవాలను అరుదైన పట్టు చీరపై ఆవిష్కరించిన వెంకటేష్ కు జాతీయ చేనేత పురస్కారం-2026కు ఎంపికయ్యాడు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆగస్టు 7న జరిగే 12వ జాతీయ చేనేత దినోత్సవంలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. దీనికి సంబంధించి డెవలప్‌మెంట్ కమిషనర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ నుంచి ఆయనకు ఆహ్వానం అందింది. నెల రోజుల పాటు మగ్గంపై ఒక్కో పోగునూ అల్లి ఈ ప్రకృతి దృశ్యాన్ని చీరపై కళాత్మకంగా ఆవిష్కరించినట్లు చేనేత కళాకారుడు వెంకటేష్ చెబుతున్నాడు. జాతీయ పురస్కారం రావడం సంతోషంగా ఉందని, చేనేత ఆత్మగౌరవానికి జాతీయ గుర్తింపు దక్కిందనీ ఆయన చెబుతున్నాడు. ప్రస్తుత యాంత్ర యుగంలో చేనేత కళ అంతరించిపోకుండా భరోసా కల్పించాలని ఆయన పాలకులను కోరుతున్నాడు.

# చీర కొనివ్వలేదని.. భర్తను కుక్కర్‌తో కొట్టి చంపిన భార్య.!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గత కొంత కాలంగా దేశవ్యాప్తంగా వెలుగు చూస్తున్న సంఘటనలు తీవ్ర కలకం రేపుతున్నాయి. చిన్న చిన్న కారణాలతోనే భార్యలు కట్టుకున్న భర్తలను నిర్ధాక్షిణ్యంగా చంపేస్తున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే మహారాష్ట్రలో వెలుగు చూసింది. చీర కొనివ్వలేదనే కారణంతో ఓ మహిళ భర్తను ఏకంగా కుక్కర్‌తో కొట్టి చంపేసింది. ఈ ఘనట స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పెళ్లి, పిల్లలు, సంసారం అన్నాక చిన్నచిన్న గొడవలు రావడం సహజమే. కానీ, కొన్నిసార్లు ఈ గొడవలే హద్దులు దాటి జీవితాలను నాశనం చేసుకునే వరకు వెళ్తాయి. తాజాగా మహారాష్ట్రలోని బద్లాపూర్‌లో కూడా అలాంటి ఘటనే వెలుగుచూసింది. చీర కొనివ్వలేదన్న కారణంతో భార్య భర్తల మధ్య చిన్నగా మొదలైన గొడవ.. చివరకు ఒకరి ప్రాణాన్నే బలిగొంది. బద్లాపూర్ ఈస్ట్ పరిధిలోని శిర్గావ్‌లో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికుల సమాచారంతో ఘటనపై కేసులో నమోదు చేసుకున్న పోలీసులు నిందితురాలైన భార్యను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హరేరామ్ సింగ్ అనే వ్యక్తి తన భార్య సునీతా దేవితో కలిసి శిర్గావ్‌లో నివసిస్తున్నారు. అయితే మంగళవారం సాయంత్రం తనకి చీర కొనివ్వాలని సునీతా దేవి భర్తను కోరగా, అందుకు అతను నిరాకరించడంతో ఇద్దరి మధ్య గొడవ స్టార్ట్ అయింది. మాటామాటా పెరగడంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన సునీతా దేవి కిచెన్‌లో ఉన్న ప్రెషర్ కుక్కర్ తీసుకొని భర్త తలపై బలంగా కొట్టింది. దీంతో అతను కిందపడిపోగా.. గొంతు నులిమి హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే హరేరామ్ సింగ్ అంగవైకల్యం కారణంగా మంచానికే పరిమితం కావడంతో ఆమెపై తిరిగి దాడి చేయలేకపోయాడు. అయితే తొలుత పోలీసులకు తప్పుదోవ పట్టించేందుకు ఆమె పోలీసులకు సమాచారం ఇచ్చి ఆ తర్వాత తప్పించుకోవాలని చూసింది. కానీ ఈ గొడవ జరుగుతున్నప్పుడు వాళ్ల 7 ఏళ్ల కుమారుడు కూడా ఇంట్లోనే ఉన్నాడని.. పోలీసులు ఆ చిన్నారిని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. బాలుడు చెప్పిన సాక్షంతో సునీతా దేవిని అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ తరలించారు. అయితే భార్య భర్తల మధ్య గొడవలు కొత్తేం కాదని గతంలో కూడా తరచూ గొడవలు జరుగుతుండేవని పోలీసుల దర్యాప్తులో తేలింది. కాబట్టి ఈ హత్య కేవలం చీర కోసమే జరిగిందా? లేక దీని వెనుక కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అలాగే హత్య సమయంలో ఇంట్లో వేరే ఎవరైనా ఉన్నారా, ఆనవాళ్లు తుడిచేయడానికి ప్రయత్నించారా అనే విషయాలపై కూడా బద్లాపూర్ ఈస్ట్ పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## నన్ను దెబ్బతీసేందుకు బీఆర్ఎస్, బీజేపీల కుట్ర

కాంగ్రెస్‌కు ఓటేసిన వారి ఓట్లను తొలగిస్తూ కొడంగల్‌లో కుట్రలకు తెరలేపారని, ఆ కుట్రదారులకు స్థానిక ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 'ఓటు లేని మనిషి సజీవంగా ఉన్నా చనిపోయినవారితో సమానం' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందే అవకాశం కోల్పోతారని హెచ్చరించారు. కొడంగల్‌లో ఇప్పటికే 78 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని, ప్రతి ఒక్కరూ ఈ ఫారమ్ నింపి తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని సూచించారు. అనంతరం, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులతో కలిసి కొడంగల్ వీధుల్లో నిర్వహించిన ధర్నా ర్యాలీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

## సెల్ఫీల మోజులో ప్రాణాలపైకి తెచ్చుకోవద్దు

ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆమె, అక్కడి నుంచే పర్యాటకుల భద్రతను ఉద్దేశించి ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. దట్టమైన అడవులు, గోదావరి జలాలు, బొగత జలపాతం, రామప్ప దేవాలయం, మేడారం వంటి చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి అందాలకు ములుగు కేరాఫ్ అడ్రస్ అని ఆమె పేర్కొన్నారు. పర్యాటకులు ఇక్కడికి వచ్చి సంతోషకరమైన జ్ఞాపకాలతో సురక్షితంగా తిరిగి వెళ్లాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. అయితే, ఇటీవల కొందరు యువకులు ఉత్సాహంతో నిషేధిత ప్రాంతాల్లోకి వెళ్లి ప్రాణాలు కోల్పోవడం పట్ల మంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ, పోలీసు శాఖలు ఏర్పాటు చేసిన బ్యారికేడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటవద్దని ఆమె హెచ్చరించారు. ప్రమాదకరమైన జలపాతాలు, వేగంగా ప్రవహించే వాగులు, కొండచరియల వద్ద కేవలం సెల్ఫీలు, వీడియోల కోసం ప్రాణాలను పణంగా పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. పర్యాటకులు అధికారుల సూచనలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే పర్యటన సురక్షితంగా, ఆనందంగా ఉంటుందని సీతక్క గుర్తుచేశారు.

## బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్

కరీంనగర్‌లోని కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు దూసుకెళ్లడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వారిని అడ్డుకోవడంతో కార్యాలయం ఎదుటే బైఠాయించి కాంగ్రెస్ శ్రేణులు నిరసన తెలిపాయి. ఢిల్లీలో ప్రధాని మోదీ నివాసం వద్ద రాహుల్ గాంధీ చేపట్టిన ఆందోళనను నిరసిస్తూ బీజేపీ గాంధీభవన్ ముట్టడికి పిలుపునివ్వడం, దానికి ప్రతిగా కాంగ్రెస్ నేతలు బండి సంజయ్ ఆఫీస్ వైపు రావడం ఉద్రిక్తతకు దారితీసింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు రెండు చోట్లా భారీగా మోహరించారు. మరోవైపు గాంధీభవన్ ముట్టడికి యత్నించిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టుల సందర్భంగా బీజేపీ శ్రేణులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీజేపీ కార్యకర్తలు నిరసనకు దిగారు. రాజధాని హైదరాబాద్‌తో పాటు కరీంనగర్‌లో ఒకే రోజు జరిగిన ఈ పోటాపోటీ ఆందోళనలు, అరెస్టులు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర వేడిని రాజేశాయి.

## గిగ్ వర్కర్లు, క్యాబ్ డ్రైవర్ల కష్టాలపై కవిత ఆవేదన

స్విగ్గీ, జొమాటో, ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సంస్థల్లో పనిచేస్తున్న లక్షలాది మంది డెలివరీ వర్కర్లు, ఆటో, క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా కష్టపడినా వారికి వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు కూడా సరిపోవడం లేదని అన్నారు. గత మూడేళ్లుగా ఛార్జీలు పెంచాలని అడుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వారి పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. అగ్రిగేటర్ సంస్థలు భారీగా కమీషన్ల కోత విధిస్తూ, అన్యాయంగా రేట్లను నియంత్రిస్తుండటంతో డ్రైవర్లు, డెలివరీ బాయ్స్ ఆర్థిక నష్టాల్లో కూరుకుపోతున్నారని తెలిపారు. గిగ్ వర్కర్లు, డ్రైవర్ల పక్షాన ప్రభుత్వం నిలబడాలని, వెంటనే అగ్రిగేటర్ సంస్థలతో చర్చలు జరిపి ఛార్జీలు పెంచేలా చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం వీరంతా 'వర్క్ బ్రేక్ డౌన్' వంటి నిరసనబాట పట్టే పరిస్థితి తెప్పించకుండా ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. గిగ్ వర్కర్లు చేస్తున్న ఈ న్యాయమైన పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతుగా ఉంటుందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

## 56 కోట్లతో వివిధ విద్యుత్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం..

'ఎల్ నినో' ప్రతికూల ప్రభావంతో వర్షాకాలంలోనూ వేసవిని తలపించే స్థాయిలో విద్యుత్ డిమాండ్ పెరగడం, మరోవైపు జలాశయాల్లో నీటి లభ్యత తగ్గిపోవడంతో జలవిద్యుత్ ఉత్పత్తి గణనీయంగా పడిపోవడం వల్ల ఒకేసారి సుమారు 7,000 మెగావాట్ల అదనపు భారాన్ని తెలంగాణ విద్యుత్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. హనుమకొండ నక్కలగుట్టలోని టీజీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం (విద్యుత్ భవన్)లో రూ.56 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు విద్యుత్ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి కాలనీ, ఆర్ అండ్ బీ క్వార్టర్స్, విద్యుత్ నగర్, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలు, హనుమకొండ నూతన సర్కిల్ కార్యాలయ భవనం, టీజీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఐదో అంతస్తు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు 70 కొత్త 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలు, 31,448 కిలోమీటర్ల కొత్త విద్యుత్ లైన్లు, 35,736 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే కాలంలో 7.72 లక్షల కొత్త ఎల్టీ కనెక్షన్లు, 771 హెచ్‌టీ కనెక్షన్లు విడుదల చేయగా, 1,656 గ్రామాలు, 11.16 లక్షలకు పైగా వినియోగదారులు ప్రత్యక్షంగా లబ్ధి పొందినట్లు వెల్లడించారు. గృహజ్యోతి పథకం ద్వారా 26.59 లక్షల లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరగా, 6.73 కోట్లకు పైగా జీరో బిల్లులు జారీ చేసినట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ.17,524.09 కోట్ల సబ్సిడీ, 15,833 ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర విద్యుత్ రంగం దేశంలోనే ఆదర్శంగా నిలవడానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఇంజినీర్లు, లైన్‌మెన్లు, సిబ్బంది, కార్మికుల అంకితభావం, కృషి ప్రధాన కారణమని మంత్రి కొండా సురేఖ కొనియాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ప్రతి ఉద్యోగి, కార్మికుడికి ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం చేపడుతున్న విద్యుత్ రంగ సంస్కరణలు, సాంకేతిక ఆవిష్కరణలు, పునరుత్పాదక ఇంధన వనరుల విస్తరణతో తెలంగాణ దేశంలోనే అత్యుత్తమ విద్యుత్ వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా మరింత ముందంజలో నిలుస్తుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ టి. వెంకన్న, వరంగల్ జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) నిఖిల, టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి హోదా పొందిన ప్రభుత్వ విప్ విజ్జన్నను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

ఓదెల జులై 22 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా మంత్రి హోదా పొందిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ని పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న చింతకుంట విజయరమణ రావు కి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి హోదా కల్పించడం పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు



గర్వకారణమని అన్నారు. ప్రభుత్వ విప్‌గా, మంత్రి హోదాతో ప్రజా సమస్యల పరిష్కారానికి, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు, పెండింగ్ సమస్యల పరిష్కారానికి విజయరమణ రావు మరింత చొరవతో కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో పెద్దపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ శంకర్, మాజీ ఎంపీటీసీ చొప్పరి రాజయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ, తోపాటు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# హరిత కానుకతో స్వాగతం









-సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉండాలి :
-తానూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన: ఎస్పీ జానకి షర్మిల

తానూర్:22జూలై(తెలంగాణ పత్రిక)

సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల సూచించారు.తానూర్ పోలీస్ స్టేషన్ ను బుధవారం సందర్శించారు. ఇటీవల నమోదు అయిన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధులు సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులు త్వరగా పరిష్కరించాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.రాత్రి వేళల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని ఎస్సై షేక్ జుబేర్ ఆదేశించారు.అలాగే గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామస్తులకు సిసి కెమెరాలతో కలిగి ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం స్టేషన్ ఆవరణలో వనమహోత్సవం భాగంగా సర్పంచ్ సుగంధ, పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భైంసా ఏఎస్పి సాయి కిరణ్, ముధోల్ సీఐ రవీందర్ నాయక్, ఎస్సై షేక్ జుబేర్, పోలీసు సిబ్బంది, ఉప సర్పంచ్ ఫారుక్, వార్డ్ సభ్యులు, ఉపాధ్యాయులు, కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ్-1 రాకెట్ విజయంలో నిజామాబాద్ జిల్లా కోటగిరి యువకుడు మహాజన్ అఖిల్

కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 22.

భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ రాకెట్ విక్రమ్-1విజయంలో నిజామాబాద్ జిల్లా కోటగిరి గ్రామ యువకుడు మహాజన్ అఖిల్ కీలక పాత్ర పోషించారు.కోటగిరి మండల కేంద్రానికి చెందిన మహాజన్ విఠల్ రమాదేవి దంపతులకు చెందిన మహాజన్ అఖిల్ హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థలో ఇంజనీర్ గా పనిచేస్తున్నారు.విక్రమ్ -1 రాకెట్ తయారీ,ప్రయోగంలో ఆయన సాంకేతిక బృందంలో భాగంగా ఉన్నారు. ఎంటెక్ పవర్ ఎలక్ట్రానిక్స్ పూర్తి చేసిన అఖిల్ ఆరు సంవత్సరాల పాటు డిఆర్డిఓలో రీసెర్చ్ అసిస్టెంట్ గా సేవలందించారు.రక్షణ రంగంలో పొందిన అనుభవంతో ఆయన ప్రస్తుతం దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ స్పేస్ కంపెనీలో ఇంజనీర్ గా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.స్కైరూట్ ఏరోస్పేస్ తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ చిన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపేందుకు రూపొందించబడింది.ఈ ప్రయోగం విజయవంతం కావడంతో భారత ప్రైవేట్ అంతరిక్ష



రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది.గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న అఖిల్ విజయం జిల్లా యువతకు స్ఫూర్తిగా నిలిచింది. కష్టపడితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చు అని ఆయన సొంతూరు ప్రజలు గర్వంగా చెప్పుకుంటున్నారు.ఈ సందర్భంగా స్థానిక





ప్రజాప్రతినిధులు అఖిల్ విజయాన్ని అభినందిస్తు హర్షం వ్యక్తం చేశారు.

# ఎందరినో కళాకారులుగా తీర్చిదిద్దిన ఘనత కేఎల్ రావుది

మునగాల - ప్రతినిధి, జూలై 22,
తెలంగాణ పత్రిక

మునగాల మండలంలోని రేపాల గ్రామానికి చెందిన ప్రముఖ నాటక రచయిత, కవి కోదాటి లక్ష్మీనర సింహారావు (కె ఎల్ రావు) కళా రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని రేపాల గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, తెలంగాణ నాటక సమాజాల సమైక్య మునగాల మండల అధ్యక్షులు పొనుగోటి రంగా అన్నారు. కేఎల్ రావు 24 వ వర్ధంతి సందర్భంగా రేపాలలో వారు, ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాటక రంగంలో ఎన్నో బహుమతు లు అందుకొని గ్రామవెలుగు నాట్యమండలి స్థాపించి ఎందరినో కళాకారులుగా తీర్చిదిద్దిన ఘనత కేఎల్ రావు కే దక్కిందన్నారు. దూరదర్శన్లో ఆర్టిస్టుగా పనిచేసిన కేఎల్ రావు ద్వారా రేపాలకు ఎంతో గుర్తింపు వచ్చిందని కొనియాడారు. కార్యక్ర మంలో కేఎల్ ట్రస్టు మెమోరియల్ అధ్యక్షులు పందిరి పుల్లారెడ్డి, దొడ్డి కొమరయ్య సినీ



సహనిర్మాత అంకతి అనసూర్య, గ్రామ వెలుగు నాట్యమండలి ప్రధాన కార్యదర్శి సారిక పెద్దరామయ్య, కళాకారులు గవిని పెదలక్ష్మీనరసింహం, సారిక పెద్ద లింగయ్య, గవిని కోటయ్య, గండు వీరయ్య, గండు సత్యనారాయణ మాస్టర్, గుండు దేవదాసు, జిల్లేపల్లి వీరస్వామి, గండు రవి, గండు స్వామి, రావు జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న జూనియర్ సివిల్ జడ్జి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 22, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,అమరావతికి చెందిన జూనియర్ సివిల్ జడ్జి శ్రీ లిఖిత తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక దర్శనం చేసుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు శ్రీ లిఖిత మరియు వారి కుటుంబ సభ్యులకు స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి వేదాశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, ప్రోటోకాల్ పర్యవేక్షకులు పెరుక శ్రీనివాస్, ఆలయ ఉద్యోగులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# జలసిరి కార్యక్రమంపై అవగాహన సభ



ముధోల్: 22జూలై(తెలంగాణ పత్రిక)

తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా ముధోల్ మండలంలోని అష్ట , వెంకటాపూర్, రువ్వి, చింత కుంట గ్రామాల్లో బుధవారం అవగాహన సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లవ కుమార్ మాట్లాడుతూ నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు కోసం చేపట్టనున్న పనులపై రైతులకు, గ్రామస్థులకు వివరించారు. తాగునీటి ఎద్దడిని నివారించడానికి, ఎల్ నినో ప్రభావం వల్ల కలిగే కరువును సమర్థవం తంగా ఎదుర్కొనేందుకు గ్రామాల్లో ఫామ్ పాండ్లు, బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ల నిర్మాణానికి అర్హులైన రైతులను గుర్తించి, వారి నుంచి అంగీకార పత్రాలు సేకరించారు. కమ్యూనిటీ సోక్ పిట్స్, డ్రైన్‌ఎండ్--సోక్ పిట్స్ ఏర్పాటుకు అనువైన స్థలాలపై సర్పంచులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ శివకుమార్, ఏపీవో శిరీష, ఏఈవో రమేష్, సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్, ఫీల్డ్,టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సఫాయి కార్మికులకు పాదరక్షికలు అందజేత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సఫాయి కార్మికులకు పాదరక్షికలను సర్పంచ్ మల్లుగారి పద్మ పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి అందజేశారు అనంతరం సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం కోసం ఎంతో శ్రమిస్తున్న సఫాయి కార్మికులకు పాదరక్షలు లేక ఇబ్బంది పడుతున్నరని గమనించి వారికి మా గ్రామ పంచాయతీ తరపున పాదరక్షలు అందించడం జరిగిందని రానున్న రోజులలో వారి అవసరాల కోసం మరిన్ని వస్తువులు అందజేయడానికి కృషి చేస్తామని తెలిపారు ఈ సందర్భంగా సపాయి కార్మికులు పంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లుగారి పద్మ పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి వార్డు సభ్యులు రెడ్డి మల్ల రాజనర్సు దేవసాని కృష్ణ బండి శ్రీమతి అక్కపెల్లి శిరీష నేతికుంట వరలక్ష్మి వీరబోయిన శ్రావణి ఎగదండి స్వామి గ్యార దేవరాజ్ వీరబోయిన నరేష్ కరువారి శంకర్ ఎగదండి అర్జున్ చిలుక ప్రశాంత్ తోపాటు సఫాయి కార్మికులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ బాధితులకు అండగా ఉంటాం పర్వ హన్మాండ్లు





-కొలమద్ది గ్రామంలోని ఎస్సీ కాలనీలో షార్ట్ సర్క్యూట్
-71 దళితుల కుటుంబాలలో దాదాపు 30 లక్షల విలువైన గృహోపకరణాలు బుగ్గిపాలు
-భాదితులకు న్యాయం కోసం అధికారుల హామీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొల్లమద్ది గ్రామ ఎస్సీ కాలనీ షార్ట్ సర్క్యూట్ బాధితులకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్వ హన్మాండ్లు తెలిపారు, బుధవారం రోజున కొల్లమద్ది గ్రామం లో షార్ట్ సర్క్యూట్ బాధితుల కుటుంబాల వద్దకు వెళ్లి పర్వ హన్మాండ్లు పరామర్శించారు, జరిగిన ప్రమాద వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు ,అనంతరం పర్వ హన్మాండ్లు మాట్లాడుతూ మొన్నటి రోజున జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా 71 దళిత కుటుంబాలలో 53 మీటర్లు,12 ఫ్రిడ్జు,50 టీవీ లు,65 ఫ్యాన్ లు 150 బల్బులు, ఒక ల్యాప్ టాప్,ఒక గ్లిసర్ కాలిపోయి బుగ్గిపాలు అయ్యాయి అనీ బుగ్గిపాలైన వస్తు సామగ్రి విలువ దాదాపు 30 లక్షల వరకు ఉంటుందని పర్వ హన్మాండ్లు తెలిపారు,ఇంత పెద్ద ఎత్తున నష్టం జరగడం దురదృష్టకరం బాధాకరం అన్నారు,షార్ట్ సర్క్యూట్ జరిగితే వెంటనే సబ్ స్టేషన్ లో ట్రిప్ అయి విద్యుత్ సరఫరా ఆగిపోవాలని అలా జరగక 15 నిమిషాలు విద్యుత్ సరఫరా ఉండడం తో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని పర్వ హన్మాండ్లు తెలిపారు,విద్యుత్ అధికార్ల నిర్లక్ష్యంతోనే నష్టానికి కారణమని భావిస్తున్నానని అన్నారు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను పర్వ హన్మాండ్లు కోరారు ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకు వెల్లగా వారు వెంటనే ఎన్ పిడిసీఎల్ ఎస్ఈ జిల్లా కలెక్టర్ తో మాట్లాడినారని స్పందించిన అధికారులు బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారనీ పర్వ హన్మాండ్లు తెలిపారు, ఈ కార్య క్రమంలో పర్వ హన్మాండ్లు వెంట గ్రామ సర్పంచ్ దిలీప్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజాగౌడ్,మహిపాల్, నర్సింలు, ధర్మయ్య,శ్రీనివాస్,రాజయ్య,రామస్వామి,నర్సింగా రావు, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# శీతల భవాని పండగ వేడుకల్లో ప్రభుత్వ విప్...డిసిపి..తహసిల్దార్

ఓదెల జూలై 22 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని లంబాడి తండ గ్రామంలో లంబాడీల కులదేవతైన శీతల భవాని వేడుకలు గ్రామ సర్పంచ్ నిమ్మ నాయక్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణ రావు, డిసిపి బుక్య రామ్ రెడ్డి ఓదెల తహసిల్దార్ వనజా నాయక్ , హాజరై వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజలకు శీతల భవాని శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సర్పంచ్ ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యంగా గిరిజనల ఆరైతే దైవమైన శీతల భవాని ఎంతో మహిమగల దేవత అని గిరిజన సాంప్రదాయ ప్రకారం ఆషాడ మాసంలో తొలకరి విత్తనాలు వేసిన తర్వాత శీతల భవాని పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ పండుగ రంగ రంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు శీతల దేవిని గిరిజనులు అమితంగా ఆరాధిస్తారు వర్షలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని పూజిస్తారని




శీతల భవాని పండగలు భాగంగా ఆవులు గొర్రెలు, మేకలను శీతల భవానికి సమర్పిస్తారు ఆ తర్వాత నవధాన్యాలు పశువులపై చల్లి దాటిస్తారు పంటలు పుష్కలంగా పండాలని పశువు సంపద పెరగాలని అటవీ సంపద పెరగాలని గిరిజనుల శీతల భవాని మొక్కుకోవడం జరుగుతుందని అన్నారు అంతే కాకుండా తండలో ఎవరు రోగాల బారిన పడకుండా అందరూ బాగుండాలని మొక్కులు చెల్లిస్తారు శీతల భవాని ఈ పండుగ ప్రతి సంవత్సరం జూలై మాసంలో మంగళవారం రోజున వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటారు లంబాడి సంస్కృతిలో శీతల భవాని అత్యంత పూజనీయమైన ముఖ్యమైన దేవత ఈమెను లంబాడీలో తమ ఏడుగురు కులదేవతల్లో ఒకరిగా కొలుస్తారు. వర్షాకాలం ప్రారంభంలో ముఖ్యంగా ఆషాడ మాసంలో ఈ దేవతను ఎక్కువగా పూజిస్తారు పశువులను వ్యాధులనుండి కాపాడాలని పంటలు బాగా పండాలని దేవతలను వేడుకుంటారు బంజారా సంప్రదాయంలో కొలిచే ఏడుగురు భవాని దేవతల్లో శీతల భవాని ఒకరు మిగిలిన వారు మంత్రా, కం కాలి, హింగ్లాజ్, మారియమ్మా, తులజా, దవలఘర్ భవాని గా పిలుస్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి, తాసిల్దార్ వనజ నాయక్, ఉప సర్పంచ్ లింగేష్, వార్డ్ సభ్యులు. బైరి రవి, బొంగోని రాజయ్య, తీర్థాల రామన్న, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్న మోదీ ప్రభుత్వం

-జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

కామారెడ్డి, జులై 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు అన్నారు. నీట్ పరీక్షల వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధాని నివాసం ముందు ధర్నా చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేసిన చర్యను ఖండిస్తూ బుధవారం కామారెడ్డి పట్టణంలోని గంజ్ మార్కెట్ యార్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకుముందు పట్టణంలోని రైల్వే కమాన్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ



సందర్భంగా లక్ష్మీకాంత్ రావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా గుండాలకు పోలీస్ యూనిఫామ్ వేయించి రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం అన్యాయమని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వలేని ఈ ప్రభుత్వం ఈ ప్రజాస్వామ్య దేశంలో కొనసాగడానికి వీల్లేదని, ఈ విషయాన్ని ప్రతి పౌరుడు గమనించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఘనీయమైనదని, కానీ మోదీ ప్రభుత్వం లీకుల ప్రభుత్వంలా మారిందని ఆరోపించారు. నీట్ పరీక్ష పత్రాల లీక్ తో విద్యార్థులు ఆందోళనకు గురై తమ బాధను ప్రజాస్వామిక పద్ధతిలో నిరసన రూపంలో తెలియజేసినా దానిని సరిగా అర్థం చేసుకోకుండా టియర్ గ్యాస్ ప్రయోగించడం, లాఠీచార్జి చేయడంతో ఎంతోమంది యువకులు విద్యార్థులు నిరుద్యోగులు తీవ్ర గాయాల పాలై ఇబ్బందులకు గురయ్యారు. మంగళవారం జరిగిన ఈ గమన తండా లో నష్టపోయిన వారికి ప్రభుత్వమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ చేసిన నిందితులకు కఠినంగా శిక్షించి వాటి ద్వారా ప్రాణాలు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించి ఆ కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# యువత, విద్యార్థుల రక్తం చూడటమేనా దేశభక్తి

-నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి
-జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు డిమాండ్

కామారెడ్డి ,జూలై 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కామారెడ్డి జిల్లాజుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీపై ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని ఆయన బుధవారం తీవ్రంగా ఖండించారు. అలాగే లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకుల అరెస్టులను కూడా ఆయన తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం నిజాంసాగర్ మండలంలోని మంగ్లూర్ గేట్ వద్ద జాతీయ



రహదారి--161పై జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దహనం చేసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ.. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన కేంద్ర ప్రభుత్వం తన వైఫల్యాలను దాచిపెట్టే ప్రయత్నం చేస్తోంది. నీట్ పేపర్ లీకేజీ వంటి ఘటనలు దేశ విద్యా వ్యవస్థపై ప్రజల్లో తీవ్ర అనుమానాలను కలిగిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆషాఢ మాస గోరింటాకు సంబరాలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజున ఆషాడ మాస గోరింటాకు సంబరాలను ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్, కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. వాణి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.విజయలక్ష్మి అధ్యక్షతన గోరింటాకు సంబరాలు విద్యార్థిని విద్యార్థులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, గోరింటాకు ఔషధ గుణాలు కలిగి ఉండటం వల్ల మన శరీరంలో ఉన్న అధిక ఉష్ణోగ్రతను తగ్గించుటలోనూ, చర్మ సంబంధ వ్యాధులను నిర్మూలన చేయడంలోనూ ఎంతో ఉపయోగపడుతుందని , తెలంగాణ ఆచార వ్యవహారాలకు, సాంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు.అందుకు ప్రతి ఒక్కరు గోరింటాకు పెట్టుకోవడం చాలా మంచిదని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు ఆషాడ మాస గోరింటాకు సంబరాలలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని పొందామని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో MVI వెంకట పుల్లయ్య ఆకస్మిక తనిఖీలు



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 22

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండలంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య ఆధ్వర్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. బుధవారం మండలంలోని ప్రధాన రహదారులపై చేపట్టిన తనిఖీల్లో అధికారులు వాహనాల డాక్యుమెంట్స్, ఫిట్నెస్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వీఎ× వెంకట పుల్లయ్య వాహనదారులకు పలు సూచనలు చేశారు.

**ఎల్ఈడి లైట్లపై హెచ్చరిక**

వాహనాలకు అధిక పవర్ గల ఎల్ఈడి లైట్లు పెడితే ఎదుటి వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడి ప్రమాదాలు సంభవిస్తున్నాయని వీఎ× వెంకట పుల్లయ్య ఆందోళన వ్యక్తం చేశారు. “నిబంధనలకు విరుద్ధంగా ఎల్ఈడి లైట్లు, ఫాగ్ లైట్లు, అధిక పవర్ బల్బులు పెట్టిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటాం.అలాంటి వాహనాలపై కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తాం” అని స్పష్టం చేశారు.డ్రైవర్లు అందరూ =జ, ఙూ, ఇన్సూరెన్స్, ూఖజ ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఉంచుకోవాలని, సీటు బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని వీఎ× వెంకట పుల్లయ్య సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనాలకు జరిమానాలు విధించినట్లు తెలిపారు.

# అభ్యుదయ కవి తూముల శ్రీనివాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ, సాహిత్య ప్రముఖులు







**కొత్తగూడెం, జూలై 22 (తెలంగాణ పత్రిక):**

అభ్యుదయ కవి, ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారుడు, భారత కమ్యూనిస్టు పార్టీ రామవరం ప్రజా సంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్‌కు ఆయన పుట్టినరోజు సందర్భంగా రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సాహితీవేత్తలు, కవులు, కళాకారులు, సామాజికవేత్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 1975 సంవత్సరం నుంచి నాటకాలు, నాటికలు ప్రదర్శిస్తూ, విప్లవ గీతాలు ఆలపిస్తూ ప్రజా చైతన్యాన్ని పెంపొందించడంలో తూముల శ్రీనివాస్ విశేష కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. వేలాది గీతాలు రచించి, ఆలపించిన ఆయనకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పురస్కారాలు లభించాయని గుర్తుచేశారు. ఉద్యమ కవి, కవిమిత్ర, కవిరత్న, సామాజిక చైతన్య కవి వంటి బిరుదులు అందుకోవడం ఆయన సాహిత్య సేవకు నిదర్శనమని కొనియాడారు.దసమాజంలోని ప్రజా సమస్యలను తన కవిత్వం, గానం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తూ, సమానత్వం, సామాజిక న్యాయం, మానవత్వం అనే విలువలను ఆచరిస్తూ ప్రజలతో మమేకమై జీవిస్తున్న అరుదైన వ్యక్తిత్వం తూముల శ్రీనివాస్‌దని అభినందించారు. కవిత్వాన్ని కలంగా, మానవత్వాన్ని జీవిత మార్గంగా ఎంచుకుని సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆయన మరిన్ని శతవసంతాలు ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకునూరి కనకరాజు, సింగరేణి కార్మిక సంఘం మాజీ నాయకుడు ఎస్.కే. గౌస్, ఆత్మీయ మిత్రుడు బాబురావు, మలి తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ కౌన్సిలర్, సామాజికవేత్త, న్యాయవాది తొగరు రాజశేఖర్, సీపీఐ రామవరం శాఖ కార్యదర్శి మర్రి గోపికృష్ణ, సీపీఐ కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యుడు మొహమ్మద్ అంకుష్, మాజీ సర్పంచ్ గుగులోతు నగేష్, ఉపసర్పంచ్ సింగిరాల రమేష్, అభ్యుదయ కవులు మహమ్మద్ ముస్తఫా, సయ్యద్ అబ్దుల్ నజీర్, మాజీ మార్కెట్ కమిటీ సభ్యుడు అజ్మీర బాలాజీ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎం.డి. మొయినుద్దీన్, రామవరం ప్రముఖులు ఎల్. జగదీష్, రవన్న, రాజారాం, అశోక్, బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా నాయకుడు తోటపల్లి రమణ, అధ్యక్షుడు గోరంట్ల వెంకటేశ్వర్లు తదితరులు తూముల శ్రీనివాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్యంపై దాడి

**–జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్**

**కామారెడ్డి,జూలై22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని నిరసిస్తూ ప్రధానమంత్రి నివాసం ఎదుట శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే, శ్రీమతి ప్రియాంకా గాంధీ వాద్రా తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ఖండించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజీ ఘటనలో న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం బాధాకరమన్నారు ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును కాలరాస్తూ ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. నెల రోజులుగా న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా నిలిచి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రశ్నించే గొంతులను అణచివేయడమేనన్నారు నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు సమగ్ర వివరణ ఇవ్వాలని, ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.నీట్ పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేసి కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. దేశ యువత భవిష్యత్తుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రాహుల్ గాంధీ సారధ్యంలో అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల, జూలై 22 (తెలంగాణ పత్రిక):**





జగిత్యాల జిల్లా రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుల్లపేట గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులను అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను తనిఖీ చేశారు. భవన నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాలతో చేపట్టాలని విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా అన్ని సౌకర్యాలతో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం లక్ష్మీపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న పల్లె దవాఖాన నూతన భవనం మరియు వీవో భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పల్లె దావఖాన భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మహిళ సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీవో భవనాలను అన్ని మౌలిక వసతులతో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ మధుసూదన్ తహసీల్దార్ షాదాబ్ హకీం సర్పంచులు పడిగెల శంకర్ రెడ్డి, నల్ల కవితస్వామి ఎంపీఓ ఎంపీడీఓ సంబంధిత శాఖల అధికారులు అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం రాహుల్ గాంధీ అరెస్ట్

**–కామారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్**

**కామా రెడ్డి, జులై 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీల అరెస్టును కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ అరెస్టులు నూటికి నూరు శాతం అప్రజాస్వామికమని, కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి అద్దం పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం:విద్యార్థులు, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న నీట్ పేపర్ లీకేజీపై కేంద్రాన్ని నిలదీసినందుకే అగ్రనేతలను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కేంద్ర వైఫల్యం:పేపర్ లీకేజీ ఘటనపై దేశ ప్రజలకు, లక్షలాది మంది విద్యార్థులకు సమాధానం చెప్పలేకే ప్రభుత్వం ఇలాంటి అణచివేత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. పరిష్కారం చూపాలి: కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణచివేయడం మానుకొని, నీట్ లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటూ విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం ద్వారా కేంద్రం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోలేదు విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతోంది అని ఆయన అన్నారు.

## 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన జిల్లా అధికారులు



**ముధోల్:22జూలై(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ లోని 108 అంబులెన్స్ ను బుధవారం జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్, ఇంచార్జీ లింగచారిలు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లో అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే పరికరాల పనితీరు, రికార్డులను పరిశీలించారు. దీంతో జిల్లా 108 అధికారులు మాట్లాడుతూ.. అత్యవసర సమయాల్లో 108 సిబ్బంది వెంటనే స్పందించి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు.అనంతరం సిబ్బంది మాధవ్, నస్రుల్లా, శేఖర్, భీమ్ లకు సలహాలు, సూచనలు అందజేసి, అభినందించారు.

## రాజ్ భవన్ సమీపంలో షబ్బీర్ అలీ నిఅరెస్టు చేసిన పోలీసులు



**కామారెడ్డి ,జులై 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



లోకసభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ అరెస్ట్‌కు నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) పిలుపునిచ్చిన "చలో రాజ్ భవన్" కార్యక్రమంలో పాల్గొనే ందుకు వెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నిరాజ్ భవన్ సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకుని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.దఈ సందర్భంగా టీపీసీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు పలువురు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో మంత్రి శ్రీ వివేక్ , ఎమ్మెల్యేలు శ్రీ నవీన్ యాదవ్ , శ్రీ మందుల సామేల్ , శ్రీ శంకర్ , కుంభం అనిల్ కుమార్ రెడ్డి , పలువురు కార్పొరేషన్ చైర్మన్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. రాహుల్ గాంధీ గారి అరెస్ట్ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొంటూ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రాజ్ భవన్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సంఘాల సభ్యత్వాలను తిరస్కరించిన ఉపాధ్యాయులు



**ఇల్లంతకుంట జూలై 22 తెలంగాణ పత్రిక**

దశాబ్దాలుగా ఎస్ జి టి ఉపాధ్యాయులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ ఇల్లంతకుంట మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఏ ఒక్క ఉపాధ్యాయ సంఘంలోనూ సభ్యత్వం తీసుకోబోమని, విరాళాలు ఇవ్వబోమని తీర్మానించారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడి నియామకం, జీవో. 25లో మార్పులు బిఈడి పూర్తి చేసన ఎస్ జి టి లకు పిఎస్ హెచ్ఎం ప్రమోషన్ ఎస్ జి టీ.. ఎస్ ఏ వేతనాల్లో వ్యత్యాసం తగ్గింపు, ప్రాథమిక పాఠశాలల మూసివేతకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో మండలంలోని సంఘ బాధ్యులు, సభ్యులు ఎవరూ సంఘాల సభ్యత్వ నమోదులో పాల్గొనవద్దని ఉపాధ్యాయులు కోరారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా అన్నదానం



కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 22.

కోటగిరి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మండల బిఆర్ఎస్ నాయకులు తెల్ల రవికుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు కే టి ఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ తో ప్రారంభిస్తున్నట్లు అనంతరం స్వీట్ల పంపిణీ అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కోటగిరి మండలం పరిధిలోని వివిధ గ్రామాలలోని బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాలలో కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించుకొని మండల కేంద్రానికి రావాలి అని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాలలో కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయాలని వేడుకలు జరపాలి అని కోరారు. మండల కేంద్రంలో ఉదయం 10:30 నిమిషాలకు జన్మదిన వేడుకలు ప్రారంభమవుతాయని అన్నదాన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు .ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ మండల సీనియర్ నాయకులు వల్లేపల్లి శ్రీనివాసరావు మోరే కిషన్ శంకర్ గౌడ్ కప్ప సంతోష్ నజీర్ అరవింద్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘ అధ్యక్షుడికి సన్మానం

-చేనేత వస్త్రాలు ధరిద్దాం నేతన్నకు అండగా ఉందాం
-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్



కామారెడ్డి,జులై 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబీబీపేట్ మండల చేనేత సహకార సంఘం అధ్యక్షుడుగా మాందాపూర్ కు చెందిన అల్వాల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనందున జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వస్త్రాలు భారతదేశం యొక్క గొప్ప సంప్రదాయానికి ప్రతీకని యంత్రాల సాయం లేకుండా చేతితో మగ్గం ద్వారా వీటిని తయారుచేస్తారని అన్ని కాలాల్లోనూ ధరించడానికి సౌకర్యవంతంగా ఉంటాయన్నారు అందరం చేనేత వస్త్రాలు ధరించి నేతన్నకు అండగా నిలవాలన్నారు మండలంలో ప్రజలకు చేనేత వస్త్రాలు అందుబాటులో ఉంచేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని చేనేత సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ చేనేత కార్మికులకు అండగా ఉండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ ప్రతినిధులు అల్వాల నర్సింలు, రఘు, రామచంద్రం,జగన్, బలరాంలు, చందు, కాంగ్రెస్ నాయకులు కమ్మరి గంగారాంలు, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రోడ్డ రాజు, మాందాపూర్ వార్డ్ సభ్యులు శివునూరి నర్సింలు ,రోడ్డ లావణ్య బాబు, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

## బిబిపేటలో వాసవి క్లబ్ లో జాతీయ పతాకావిష్కరణ



కామారెడ్డి ,జూలై 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలోని వాసవి క్లబ్ ఆవరణలో నేషనల్ ఫ్లాట్ అడాప్షన్ డే సందర్భంగా జాతీయ పతాకాన్ని బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు మురికి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్యదర్శి రెడ్డి శెట్టి శ్రీనివాస్ కోశాధికారి గల శ్రీనివాస్ వైస్ గవర్నర్ బాసెట్టి నాగేశ్వర్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ అప్రమత్తం







-ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు అప్రమత్తంగా
-ఉండాలని నేతల పిలుపు
-ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ ఫోకస్.. వెల్దుర్తిలో మీడియా సమావేశం
-ప్రతి అర్హుడి ఓటును కాపాడుతామని అన్వేష్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి హామీ

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 22 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు, నర్సాపూర్ నియోజకవర్గ ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ అన్వేష్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. అంతకుముందు మానేపల్లి, కుక్కునూరు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని, ఓటర్ల జాబితాలను పరిశీలించారు. అనంతరం వెల్దుర్తిలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఎస్ఐఆర్ పేరుతో ప్రతిపక్షాలకు అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెలంగాణలో అలాంటి పరిస్థితి రాకుండా కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు బీఎల్ఏల ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తోందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు 88 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే వంద శాతం పూర్తి చేసి ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ ఓటు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకుని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే కాంగ్రెస్ నాయకులు లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. ఎస్ఐఆర్ వీసీసీ కోఆర్డినేటర్, తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి ఓటును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఎలాంటి పొరపాట్లు జరిగినా వెంటనే వాటిని సరిదిద్దేలా పార్టీ శ్రేణులు ప్రజలకు అండగా ఉంటాయని తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలకమని, ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ అప్రమత్తంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, జగ్గ శంకరయ్య, నరసింహారెడ్డి, కిష్టా గౌడ్, దుర్గ గౌడ్, వెల్దుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లేష్ చారి, బంజరవి , ముత్తబాయ్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలాసలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల రూరల్ ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూలై 22



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలను కలెక్టర్ పరిశీలించారు.ప్రతి ఓటరు ఆగష్టు 3లోపు ఫారాలు పూర్తి చేసి బీఎల్ఓలకు అందజేయాలని కోరారు.ఫారాల నింపడంలో సందేహాలుంటే బీఎల్ఓలు,ఎన్నికల అధికారులను సంప్రదించాలని సూచించారు.మారిన చిరునామా,వేరే చోట ఓటు ఉన్న వివరాలు ఫారంలో తప్పనిసరిగా పేర్కొనాలని,లేకుంటే పేరు తొలగిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఫారాల సేకరణ, డిజిటైజేషన్ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐగా బీ. కర్ణాకర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

-ప్రజల సహకారంతో సమర్థవంతమైన పోలీసింగ్
-ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 22 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా బీ. కర్ణాకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఎస్ఐ రాజు బదిలీపై వెళ్లడంతో, ఆయన స్థానంలో కర్ణాకర్ రెడ్డి నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. పోలీసులకు ప్రజల సహకారం ఉంటేనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రయాణాలు చేయాలని కోరారు. ప్రజలకు ఎదురయ్యే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని, చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పోలీస్ శాఖపై ప్రజలు పూర్తి నమ్మకం ఉంచి, ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. వెల్దుర్తి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తూ, ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా సేవలు అందిస్తానని నూతన ఎస్ఐ కర్ణాకర్ రెడ్డి తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు







-ప్రాపర్టీ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించాలి.
-రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉండాలి.
-సీసీటీఎన్ఎస్ 2.0 కేసుల వివరాలు సకాలంలో నమోదు చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై,22

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య ఎస్పీ కి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, కార్యాలయ నిర్వహణ, రికార్డులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులు తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తుల పురోగతి, నేరాల నియంత్రణ చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాపర్టీ కేసుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించి, దొంగిలించబడిన ఆస్తులను త్వరితగతిన స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించేలా దర్యాప్తు చేపట్టాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీటీఎన్ఎస్‌లో నమోదయ్యే కేసులు, దర్యాప్తు పురోగతి, ఇతర వివరాలను సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, మట్కా, జూదం, కోడి పందాలు, పేకాట, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా గ్రామాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడితో బాధ్యతగా వ్యవహరించి త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య, ఎస్బీ-2 ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సీఐ రాజు వర్మ, ఎస్ఐలు శ్యాంప్రసాద్, జగన్మోహన్ చారి,పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జి అమానుషం

-ఆసుపత్రుల్లోని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి
-ర్యాలీలో గల్లంతైన వారిని త్వరగా గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించాలి
-నీట్ అక్రమాల వలన ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలి

పాలకుర్తి/తొర్రూరు,(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, లోపభూయిష్టమైన "నీట్" తదితర పోటీ పరీక్షల నిర్వహణ లాంటి సమస్యలపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం అమానుషమని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ దుర్ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సామాజికవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో బుధవారం నాడు దొనికెన మీడియాతో మాట్లాడుతూ...విద్యార్థులు సంఘ విద్రోహశక్తులు కాదని, అభివృద్ధి నిరోధకులు కాదని, అలజడులు, కల్లోలాలను సృష్టించే అరాచక శక్తులు కాదని, లా అండ్ ఆర్డర్ కు, శాంతి భద్రతలకు భంగం కలిగించేవారు కాదని నిరుద్యోగులు, విద్యార్థులు తమ భవిష్యత్తు భద్రత కోసం ధన మాన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, వ్యయ ప్రయాసలతో చెమటోడ్చి ప్రిపేర్ అయ్యే పోటీ పరీక్షలలో జరుగుతున్న అక్రమాలపై తమ ఆవేదనలను ప్రభుత్వానికి తెలియజేయాలనే ఉద్దేశంతో వేలాది మంది



విద్యార్థులు స్వచ్ఛందంగా వచ్చి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా, సంయమనంతో ర్యాలీలో పాల్గొని నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయించడం ఎంతవరకు సమంజసమని దొనికెన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజకీయ పార్టీల ప్రేరణతోనో, అదృశ్య శక్తుల ప్రభావంతోనో, మరే ఇతర సంఘాల, సంస్థల ప్రలోభాలకు లోనయ్యో, ఏ ఇతర నాయకుల ప్రోత్సాహంతోనో ఆ విద్యార్థులు ర్యాలీకి, నిరసనకు రాలేదని ఎవరికి వారే వారి వారి సొంత ఖర్చులతో వచ్చి నిరసన ర్యాలీలో కలిశారని దీనిని రాజకీయ కోణంలో చూడకుండా మానవతా దృక్పథంతో చూసి ఆ నిరుద్యోగులు, విద్యార్థుల న్యాయమైన సమస్యలపై సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరించాలని దొనికెన కుమారస్వామి ప్రభుత్వాన్ని కోరారు. లాఠీలతో కొడుతుంటే "కొట్టండి సార్ కొట్టండి, మమ్మల్ని కొట్టండి సార్" అని పరిగెత్తకుండా నిలబడి దెబ్బలు తిన్నారంటే, ఆ విద్యార్థులు ఎంత ఆవేదనతో ఉన్నారో ఆలోచించాల్సింది పోయి, మానవత్వాన్ని మరచి విచక్షణ లేకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టడం చాలా దారుణమని దొనికెన వాపోయారు. ర్యాలీలో తగిలిన బలమైన దెబ్బలకు తీవ్రంగా గాయపడిన ఎంతో మంది విద్యార్థులు ఢిల్లీలోని పలు ఆసుపత్రుల్లో చేరే పరిస్థితి రావడం బాధాకరమని, ఇంకెంతో మంది ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు కనిపించకుండా పోవడం ఆందోళన కలిగిస్తోందని దొనికెన ఆవేదన వ్యక్తంచేశారు. మన దేశంలో దాదాపు 50 శాతానికి పైగా ఉన్న యువతకు సరియైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వల్ల యువశక్తి నిరుపయోగం అవుతున్నదని దాంతో దేశం అభివృద్ధి చెందలేకపోతున్నదని దొనికెన విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా భేషజాలకు పోకుండా కనిపించకుండా పోయిన విద్యార్థులను వెతికి కనిపెట్టి త్వరగా వారి తల్లిదండ్రులకు అప్పగించాలని, గాయపడిన విద్యార్థులు తొందరగా కోలుకోవడానికి మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేయాలని, "నీట్" అక్రమాల వలన ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని అలాగే నిరుద్యోగులు, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని దొనికెన కుమారస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలి:

# ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్

పాల్వంచ, జూలై 22 (తెలంగాణ పత్రిక):

ప్రపంచ ఆదివాసీ (గిరిజన) దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 9న కొత్తగూడెంలో నిర్వహించనున్న మహాసభను విజయవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ నంగారా భేరి నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి, ప్రపంచ ఆదివాసీ దినోత్సవ మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర నాయకుడు ధర్మసోత్ ఉపేందర్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ కుమార్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా ధర్మసోత్ సుజాతబాయి, పాల్వంచ పట్టణ అధ్యక్షుడిగా గుగులోత్ సోవ్యా నాయక్, పాల్వంచ మండల అధ్యక్షుడిగా ధర్మసోత్ సీతారాం నాయక్‌లను



నియమించినట్లు ప్రకటించారు. ఆగస్టు 9న ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్‌లో జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ మహాసభలో గిరిజనుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్ల అమలు, జల్--జంగల్--జమీన్పై ఆదివాసీల హక్కులు, అటవీ హక్కుల చట్టం అమలు, విద్య, ఉపాధి, ఆరోగ్యం, గృహం, సాగు, జీవనోపాధి, గిరిజన సంస్కృతి, భాష, సంప్రదాయాల పరిరక్షణ, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారత, తెలంగాణలో గిరిజనుల భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం, తండా అభివృద్ధి బోర్డులను ఏర్పాటు చేయడం, గోర్‌బోలీ భాషను రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చడం, ఎస్టీ రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారం 14 శాతానికి పెంచడం, ఐదో షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్టీలకు 100 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంతుల్య నాయక్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్, వైరా ఇన్‌చార్జి నాగేశ్వరరావు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ నాయక్, మహిళా అధ్యక్షురాలు సుజాత నాయక్, పాల్వంచ మండల అధ్యక్షుడు ధర్మసోత్ సీతారాం నాయక్, పట్టణ ఉపాధ్యక్షుడు నునవత్ బాలు నాయక్, పట్టణ కార్యదర్శి వెంకట్, పట్టణ ప్రధాన కార్యదర్శి విజయ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాలు నాయక్, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు మంజుల నాయక్, 33వ డివిజన్ అధ్యక్షుడు కుమార్ నాయక్, 48వ డివిజన్ అధ్యక్షుడు శీను నాయక్, 32వ డివిజన్ నాయకుడు జగదీష్ నాయక్, ముఖ్య సలహాదారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

-మధ్యాహ్న భోజన మెనూ చార్జీలు పెంచాలి

మిర్యాలగూడ ప్రతినిధి//జులై 22:(తెలంగాణ పత్రిక):-

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, శిథిలావస్థకు చేరిన భవనాలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రేముడాల పరశు రాములు, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్. సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు ఇప్పటివరకు స్కూల్ యూనిఫామ్‌లు అందకపోవడం బాధాకరమన్నారు. అలాగే, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఒక్కో విద్యార్థికి మధ్యాహ్న భోజనం కోసం కేటాయిస్తున్న మొత్తం సరిపోవడం లేదని పేర్కొన్నారు. బియ్యం, వంట నూనె, కూరగాయలు తదితర నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరిగిన



నేపథ్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే మెనూ చార్జీలను పెంచి, నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ గదులు ఉన్నప్పటికీ కంప్యూటర్ ఉపాధ్యాయులు లేకపోవడం ఉన్న కంప్యూటర్లు మరమ్మతులకు గురై నిరుపయోగంగా మారడం వంటి సమస్యలు ఉన్నాయని వారు అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రభుత్వ పాఠశాలలకు కూడా ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి, విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం, కల్లు గీత కార్మిక సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఆహార భద్రత అధికారి

పాల్వంచ, జూలై 22 (తెలంగాణ పత్రిక):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24న (శుక్రవారం) పాల్వంచలోని ఐడీఓసీ కార్యాలయంలో ఫుడ్ లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆహార భద్రత అధికారి ఈ. శరత్ తెలిపారు. జిల్లా పరిధిలోని ఆహార వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, బేకరీలు, కిరాణా దుకాణాలు, పాలు, పాల ఉత్పత్తుల విక్రేతలు, ఇతర ఆహార వ్యాపార సంస్థల యజమానులు మేళాకు హాజరై కొత్త ఫుడ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్, లైసెన్స్ పునరుద్ధరణ, వివరాల సవరణ తదితర సేవలను పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆహార వ్యాపారులకు ఆయన ప్రత్యేకంగా సూచిస్తూ, "తక్షణ ఫుడ్ లైసెన్స్" పేరుతో ఎలాంటి దరఖాస్తులు చేయవద్దని, అలాంటి పేరుతో ఎవరికి అదనపు రుసుములు చెల్లించవద్దని హెచ్చరించారు. ఫుడ్ లైసెన్స్ పొందేందుకు ప్రభుత్వ సాధారణ విధానమే సరిపోతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఫుడ్ లైసెన్స్ మేళాను వినియోగించుకుని ఎలాంటి మధ్యవర్తులు లేకుండా అధికారిక విధానంలో సేవలు పొందాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని అన్ని ఆహార వ్యాపారులు ఈ నెల 24న నిర్వహించే ఫుడ్ లైసెన్స్ మేళాకు హాజరై ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆహార భద్రత అధికారి ఈ. శరత్ విజ్ఞప్తి చేశారు.

## సంపాదిత సెలవులు మంజూరు చేయండి

-డీఈఓ కు పి ఆర్ టి యు జగిత్యాల జిల్లా శాఖ వినతి.



జగిత్యాల పట్టణ ప్రతినిధి జూలై 22(తెలంగాణ పత్రిక)

గత వేసవి సెలవులు లో జనాభా గణన 2027 లో భాగంగా ఇండ్ల గణన చేసిన సూపర్వైజర్లు మరియు ఎన్యూమరేటర్లుగా విధులు నిర్వహించిన ఉపాధ్యా యులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని పిఆర్టి యుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ నాయకులు కోరారు.పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా విద్యాధికారి రాము కు వినతి పత్రం అందజేశారు.

## వీరమ్మ బోనాల పండుగలో పాల్గొన్న జీవన్ రెడ్డి




జగిత్యాల పట్టణ ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూలై 22

ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ. తెలంగాణ అత్యంత ప్రాచీనమైన ప్రసిద్ధ జానపద ఆధ్యాత్మిక పండుగ. ఆడపడుచులు కుండపై వేపాకులు పసుపు కుంకుమతో దీపం వెలిగించి తలపై బోనం ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు.కుటుంబ సుఖసంతోషాలు ఆరోగ్యం పంటల సమృద్ధి కోసం మొక్కులు చెల్లిస్తారు.అమ్మవారి ఆశీస్సులు యావత్ సమాజంపై ఉండాలి.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు, రజక కులస్తులు పాల్గొన్నారు.

## రహీం ఖాన్ పేటలో ఘనంగా పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట, జూలై 22 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలం రహీం ఖాన్ పేట గ్రామంలో బుధవారం మున్నూరు కాపు, రజక, ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## తెలంగాణ రక్షణ సేన లోకి సీనియర్ నాయకుడు ముసల రామకృష్ణ చేరిక




ఆళ్లపల్లి జూలై 22 ( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మార్కోడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఖవ్మూ జిల్లా నాయకుడు ముసల రామకృష్ణ ఈ రోజు హైద్రాబాద్‌లోని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో పార్టీలో చేరారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క గారి ఆధ్వర్యంలో ఆయన పార్టీ కండువా కప్పుకుని సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా కవితక్క మాట్లాడుతూ గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతున్న ముసల రామకృష్ణ గారి లాంటి నాయకుల రాకతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై గళం విప్పడంలో ఉద్యమాల్లో ఆయన అనుభవం పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. ముసల రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సమాజ హక్కుల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం కవితక్క నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన చేస్తున్న కృషికి ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఆళ్లపల్లి ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పర్ మానేరు నుండి పంటలకు నీరు ఇచ్చే అవకాశం లేదు

-నీటి పారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ సీఈ సత్యనారాయణ రెడ్డి వెల్లడి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 22



కరీంనగర్ నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ సిఈ సత్యనారాయణ రెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ తక్కువ వర్షపాతం, జలాశయాల్లో నీటి లభ్యత తక్కువగా ఉన్న కారణంగా ఈ ఖరీఫ్ సీజన్లో నర్మల అప్పర్ మానేరు కింద ఉన్న పంటల సాగు కోసం నీరు ఇచ్చే అవకాశం లేదని రైతులు గమనించగలరని నీటి పారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ సీఈ సత్యనారాయణ రెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## ధర్నాలు నిరసనలు, రాస్తారోకోలు విద్యార్థుల భవిష్యత్తు కోసమా...! లేక రాజకీయ ఉనికి కోసమా

-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.

మిర్యాలగూడ ప్రతినిధి//జులై 22:(తెలంగాణ పత్రిక):-



విద్యార్థుల భవిష్యత్తుకు అన్యాయం జరిగిందంటూ ఇటీవల కాలంలో దేశ, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలు ధర్నాలు విద్యార్థుల భవిష్యత్తు కోసమా లేక రాజకీయ పార్టీల ఉనికి కోసమా అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ సందేహం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ కారణంగా జరుగుతున్న నిరసనలు ధర్నాలు విద్యార్థుల భవిష్యత్తు కోసం కాకుండా పార్టీల రాజకీయ లబ్ధి కోసమే అన్నట్లుగా ఉన్నాయని అన్నారు పరీక్ష పత్రం లీకేజీ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో జరిగిన అధికారం లేని రాష్ట్రాలలో ధర్నాలు చేయడం ఏమిటి అని ప్రశ్నించారు అదేవిధంగా విద్యార్థులకు అండగా ఉండాల్సిన ప్రతిపక్షాలు దేశ రాజధానులు అదేవిధంగా రాష్ట్రాలలో కూడా నిరసనను తెలియజేయడం దేనికి సంకేతాలని అన్నారు. విద్యార్థులకు తగిన న్యాయం జరిగే విధంగా న్యాయపోరాటం చేయాల్సిన ప్రభుత్వ ప్రతిపక్షాలు ఇటువంటి పరిస్థితులను తయారు చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు మరింత ఆందోళన కలుగుతుంది కానీ సమస్య పరిష్కారం కాదన్నారు పార్టీలు స్వలాభాల కోసం రాజకీయ ఉనికిల కోసం కాకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రజల జీవితాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా శ్రేయస్సు విద్యార్థుల అభ్యున్నతికి తోడుపడే విధంగా ఉండాలని కోరారు. ఒకరిపై ఒకరి విమర్శలు చేసుకుంటూ లా అండ్ కంట్రోల్ లేకుండా చేస్తూ విద్యార్థులు చేసే మేలు ఏమిటో చెప్పాలని అడిగారు. ఇటువంటి ఆందోళన వల్ల విద్రోహ శక్తులు ఆసరాగా తీసుకునే అవకాశం ఉందన్నారు. దేశ ప్రజల ఇబ్బంది పరిస్థితి కలిగే అవకాశం ఉన్న కారణం చేత రాజకీయ పార్టీలు రాజకీయాలు పక్కన పెట్టి విద్యార్థులకు ఏ విధంగా అయితే న్యాయం చేయగలుగుతాము ఆలోచించి సామరస్యంగా న్యాయం అందించడానికి కృషి చేయాలని అన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్ కు నిరసనగా మునగాలలో ధర్నా

మునగాల - ప్రతినిధి, జులై22 (తెలంగాణ పత్రిక)



విద్యార్థులు తమ న్యాయమైన సమస్యల సాధన కోసం ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేపడితే విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అప్రాజస్వామికమని వారికి మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కాసార్ల కోటేశ్వరరావు అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో భాగంగా మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నల్లజెండాలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కోటయ్య మాట్లాడుతూ ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిందని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను వినాలే తప్ప, బలప్రయోగంతో నిరసనలను అణచివేయ కూడదని సూచించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డి మాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మే ంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, పార్లమెంట్‌లో విద్యార్థుల సమస్యలు, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర చర్చ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే సామేలు, నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు, జానకి రెడ్డి,కాసర్ల శ్రీను, కాసర్ల వెంకట్, అమరబోయిన మట్టయ్య, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి, గ్రామ శాఖ అధ్యక్షులు ఈదారావ్, శంకర్, లక్ష్మీ నారాయణ, సీతారాములు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో హోరెత్తిన కాంగ్రెస్ నిరసనలు.. ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

-రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్ట్ తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి// జులై 22(తెలంగాణ పత్రిక):-





కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్ట్‌కు నిరసనగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నాయకత్వంలో సుమారు 1000మంది విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి రాజీవ్ చౌక్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం రాజీవ్ చౌక్ వద్ద ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని, ప్రతిపక్షాల గొంతును అణిచివేసే ప్రయత్నం చేస్తోందని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని తీవ్రంగా విమర్శించారు. ప్రజల హక్కులు, సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయడమేనని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని, ఆ హక్కును హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, వెంటనే కాంగ్రెస్ నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని నిర్బంధాల నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ప్రజా ఆందోళనలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై దాడిని ఖండిస్తూ

– సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాస్తారోకో

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జూలై 23 తెలంగాణ పత్రిక




నీట్ లీకేజీని ఖండిస్తూ, బిజెపి ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు వ్యతిరేకంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కోరుతూ శాంతియుతంగా జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణ రహితంగా దాడి చేయడాన్ని ఖండిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ బుధవారం కొనిజర్ల మండల పరిధిలోని తీగల పంజర వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ వైరా డివిజన్ నాయకులు మేడి, కొండలరావు మాట్లాడుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించారు. ఆడపిల్లలని లాటిలతో కొట్టడం బట్టల్ని చించడం అనాగరిక చర్య అన్నారు. నీట్ పేపర్ లీకుపై మోడీ గాని ఇతర మంత్రులు గాని సమాధానం చెప్పటం లేదని,12 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని చనిపోయారని నైతిక బాధ్యత వహిస్తూ, విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని మాస్ లైన్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శాంతియుతంగా చేస్తున్న ర్యాలీపై పోలీసులు దాడి చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించి తీవ్ర అస్వస్థకు గురి చేయడాన్ని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. జాతీయ జెండాలు పట్టుకొని. అంబేద్కర్ ఫోటోలతో ర్యాలీ చేస్తున్న వారిపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయటమేనని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం స్పందించి విద్యార్థుల డిమాండ్లు నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు భూక్య బాలు, ముత్తనబోయిన లెనిన్, రాపోలు కృష్ణ, చిన్న శీను, చిన్న వెంకటి, గండికోట రమేష్, వెంకన్న, శీను, బాబు వెంకటేష్ గుగులోతు లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పట్టణంలో సర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

కామారెడ్డి, జూలై 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ,జహీరాబాద్ పార్లమెంట్ సార్ కోఆర్డినేటర్ శ్రీమతి ధనలక్ష్మి ఎల్లారెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్ యాదయ్య కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పిఎల్ఓ ,బిఎల్ఎ లు నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఓటర్లతో నేరుగా మాట్లాడి, ఫారాల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని, అవసరమైన సవరణలను నిర్ణీత గడువులోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఖచ్చితమైన ఓటరు జాబితా అత్యంత కీలకమైన పునాది అని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే సర్కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, ఈ ప్రక్రియను విజయవంతం చేయడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ, అధికారులు, బి ఎల్ ఓ ,బి ఎల్ ఏలు సమన్వయంతో పారదర్శకంగా విధులు నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశీలన అనంతరం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్ ప్రక్రియ సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఇంటింటికి వెళ్లి సేవలందిస్తున్న పి ఎల్ ఎ బి ఎల్ ఓల సేవలను అభినందిస్తూ, ప్రజలందరూ అవసరమైన పత్రాలు, వివరాలను సకాలంలో అందించి ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు బి ఎల్ ఓ బి ఎల్ ఏ లు కార్యకర్తలుస్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికతో కరవును ఎదుర్కోవాలి

-ఎల్-నినో ప్రభావంపై గట్లమల్యాలలో ప్రత్యేక గ్రామసభ
-జాగ్రత్తలు పాటించాలని రైతుకు అధికారుల సూచన

నంగునూరు, జూలై 22(తెలంగాణ పత్రిక):

వాతావరణ మార్పులు, ఎల్-నినో పరిస్థితుల ప్రభావం వల్ల ఏర్పడే కరవును ఎదుర్కొనేందుకు ప్రజలు, రైతులు ముందస్తు ప్రణాళికతో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరారు. ఎల్ నినో ప్రభావం నుంచి బయట పడేందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని గట్లమల్యాలలో సర్పంచి ఇంగే నరేశ్ అధ్యక్షతన గ్రామ రైతు వేదికలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, పంటలపై పడే ప్రభావం, తాగునీటి సమస్యలు, పశువుల సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ, ఉపాధి హామీ పనులు, గ్రామ స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. మండల పరిషత్తు అభివృద్ధి అధికారి లక్ష్మప్ప మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎదురయ్యే సమస్యలను సమిష్టిగా ఎదుర్కొనేందుకు గ్రామస్థులు సిద్ధంగా



ఉండాలని సూచించారు. నీటి వనరుల సంరక్షణ, చెరువులు, కుంటలు, కాలువల నిర్వహణ, వర్షపు నీటినిల్వపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వ్యవసాయ అధికారి గీత రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎల్-నినో ప్రభావంతో సాధారణ వర్షపాతం తగ్గే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ సూచించే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని చెప్పారు. ఇందుకోసం వ్యవసాయ శాఖ సూచించే విత్తన రకాలను వినియోగించుకోవాలని చెప్పారు. వర్షాధార పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులు అనుసరించాలని సూచించారు. పంటల బీమా, పంట రక్షణ చర్యలు, నేల పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మిషన్ భగీరథ అధికారులు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ప్రజారోగ్య పరిరక్షణ, దోమల నివారణ చర్యలు, వేసవి కాలంలో వ్యాధుల నియంత్రణ వంటి అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య శాఖ అధికారులు తాగునీటిని శుద్ధి చేసి వినియోగించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులు, చెట్ల పెంపకం, నీటి సంరక్షణ కార్యక్రమాలు, గ్రామాభివృద్ధి చర్యలు, విపత్తుల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించారు. ఎల్-నినో ప్రభావాలను తగ్గించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మప్ప, వ్యవసాయ అధికారి గీత, మిషన్ భగీరథ ఏఈ, ఎంపీఓ, ఏపీఓ, ఆరోగ్య శాఖ అధికారి, టీఏ, గ్రామ ఉపసర్పంచి, వార్డు సభ్యులు, ఏఎంసీ డైరెక్టర్, పంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, రైతులు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్థులకు ఎల్-నినో పరిస్థితులపై అవగాహన పెంచి, భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే ఎదుర్కొనే విధంగా ఈ ప్రత్యేక గ్రామసభ ఉపయోగపడిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# విద్యార్థులపై లాఠీఛార్జికి నిరసన

-మోదీ, ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మల దహనం

నంగునూరు, జూలై 22(తెలంగాణ పత్రిక);

ఢిల్లీలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం పట్ల నిరసనగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించలేదని విమర్శించారు. దీనికి నిరసన తెలుపుతున్న విద్యార్థులపై బల ప్రయోగానికి దిగడం దురదృష్టకరమని తెలిపారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్



చేశారు. విద్యార్థులకు సంఘీభావం ప్రకటిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమాలను అడ్డుకోవడం, ఆయనను అరెస్టు చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ ఘటనలకు నిరసనగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య ఆధ్వర్యంలో నంగునూరు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించి దిష్టిబొమ్మలను దహనం చేశారు.నిరసన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లి సర్పంచి ముక్కెర లింగం, మండల బీసీ సెల్ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాండ్ల రమేశ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బాగు శ్రీకాంత్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాగుల కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పంగ రాజశేఖర రెడ్డి, బంగారి నర్సింలు, ఆదిమూలం మైసయ్య, గౌరబోయిన సంపత్, దాసరి కిషన్, రాగుల కనకయ్య, బస్వరాజు రాములు, బండి తిరుపతి, బాలయ్య, తుపాకుల శ్రీనివాస్, సంద బోయిన తిరుపతి, ఆరేపల్లి సురేశ్, పాలెపు నర్సింలు, సుంకరి శేఖర్, గణపురం భాను, ఆవుల నాగరాజు, దబ్బెట మహేశ్, సాంబయ్య, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. రాజగోపాలపేట ఎస్సై వివేక్ ఆధ్వర్యంలో పోలీసులు దిష్టిబొమ్మల దహనం కార్యక్రమాన్ని అడ్డుకున్నారు.

# వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు.. మొక్కలు నాటి కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ నాయకులు




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 22, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండల కేంద్రంలో కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా నాయకులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి వినోద్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య మాట్లాడుతూ, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రతి ఒక్కరిలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుతోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కనైనా నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కత్తెరపాక కొండయ్య, గుంటి శంకర్, కవ్వంపెల్లి రాములు, తిప్పిరెడ్డి కిషన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, బత్తిని కమలాకర్, మల్లరపు చందు, కన్నం సాగర్, కోటి లింగయ్య, రాజు తదితరులు పాల్గొని మొక్కలు నాటి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.



# నేడు చంద్ర శేఖర్ ఆజాద్ జయంతి

-కవి లెక్చరర్ ఉమాశేషారావు వైద్య



కామారెడ్డి, జులై 22. ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

చంద్రశేఖర్ ఆజాద్ భారత స్వతంత్ర సమరంలో అత్యంత ధైర్య వంతుడైన విప్లవ వీరుడు అసలు పేరు చంద్రశేఖర్ తివారి 1906 జూలై 23న మధ్యప్రదేశ్ లోని భవ్ర గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు సీతారామతి వారి మరియు జాగ్రనీదేవి చిన్నప్పటి నుంచి ఆయన దేశభక్తి భావాలు బలంగా ఉండేది. ఆజాద్ వారణాసిలో విద్యాభ్యాసం చేశారు. ఈ కాలంలోనే మహాత్మా గాంధీ సహకార ఉద్యమం అయినపై ప్రభావం చూపింది. 1921 లో ఈ ఉద్యమం పాల్గొనందుకు బ్రిటిష్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. న్యాయస్థానంలో తన పేరు ఆజాద్ తండ్రి పేరు స్వతంత్రం చిరునామా జైలు అని చెప్పడం ద్వారా ఆయన తన ధైర్యాన్ని దేశభక్తిని ప్రపంచానికి చాటాడు. అప్పటి నుండి ఆయన ఆజాద్ అని పిలవడం జరిగింది. తర్వాత ఆయన హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ లో చేరి విప్లవ కార్య కలాపాలలో పాల్గొన్నారు. ప్రముఖ నాయకుడిగా ఎదిగారు. భగత్ సింగ్ వంటి ఇతరూలతో కలిసి బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా పోరాటం కొన సాగించారు. దేశానికి స్వతంత్రం చేయాలనే సంకల్పంతో ఆయన అనేక ధైర్యవంతమైన చర్యలు చేపట్టారు. 1931 ఫిబ్రవరి 27న అలహాబాద్ లోని ఆల్ఫ్రెడ్ పార్క్ లో బ్రిటిష్ పోలీసులు అతని చుట్టూ ముట్టారు. చివరి వరకు పోరాడిన ఆజాద్ బ్రిటిష్ వారికి చిక్క కూడదనే ఉద్దేశంతో తన వద్ద ఉన్న చివరి బుల్లెట్ తో తనను తానే కాల్చుకొని వీర మరణం పొందారు. తన ఆజాదాన్ని పేరుకు తగ్గట్టుగానే ఆయన చివరి శ్వాస వరకు స్వేచ్ఛగానే జీవించారు. చంద్రశేఖర్ ఆజాద్ జీవితం ధైర్యం త్యాగం దేశభక్తికి ప్రాతిక ఆయన చేసిన సేవలు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి ప్రతి భారతీయుడైన ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలి.

## ఓటరు జాబితా ప్రక్షాళనకు ప్రజల సహకారం

-ఖానాపూర్‌లో సర్ డిజిటలైజేషన్ శత శాతం పూర్తి
-1035 మంది ఓటర్ల వివరాల నమోదు
-78 ఓటర్ల తొలగింపు

నంగునూరు, జూలై 22(తెలంగాణ పత్రిక):




సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామం ఓటరు జాబితా ప్రక్షాళనలో ఆదర్శంగా నిలిచింది. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్(సర్) కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చేపట్టిన డిజిటలైజేషన్ ప్రక్రియను శత శాతం పూర్తి చేశామని గ్రామ సర్పంచ్ బల్ద మల్లేశం తెలిపారు. గ్రామ ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతంగా ముగించామని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో నమోదైన మొత్తం 1035 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. 1035 మంది వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను పూర్తి చేశారు. బీఎల్ఓ రేణుక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, జీపీఓ ఆంజనేయులు సమిష్టిగా కృషి చేసినట్లు తెలిపారు. డిజిటలైజేషన్ సందర్భంగా గ్రామ ఓటరు జాబితాలో పలు మార్పులు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన 45 మంది ఓటర్లను, మరణించిన 27 మంది ఓటర్లను, రెండు చొప్పున ఓట్లు కల్గిన ఉన్న ఆరుగురి పేర్లను జాబితా నుంచి తొలగించే ప్రక్రియను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. దీంతో గ్రామ ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా మారిందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సర్పంచ్ బల్ద మల్లేశం మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా అత్యంత కీలకమైందని చెప్పారు. ప్రతి అర్హుడైన వ్యక్తి పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా సహకరించడం వల్లే నిర్ణీత గడువులోపు 100 శాతం డిజిటలైజేషన్ సాధ్యమైందన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన బీఎల్ఓ రేణుక, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఖానాపూర్ గ్రామం సాధించిన ఈ విజయాన్ని ఇతర గ్రామాలు కూడా ఆదర్శంగా తీసుకుని ఓటరు జాబితా ప్రక్షాళన కార్యక్రమాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక



# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ నేతలు



భద్రాద్రి కొత్తగూడెం, జూలై 23 (తెలంగాణ పత్రిక):

భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఢిల్లీలో జరిగిన పరిణామాల నేపథ్యంలో దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే శక్తులకు రాహుల్ గాంధీ మద్దతు ఇస్తున్నారని బీజేపీ భావిస్తోందని అన్నారు. దేశంలో అల్లర్లు, ఉద్రిక్త పరిస్థితులు సృష్టించడం కాంగ్రెస్ పార్టీకి కొత్త విషయం కాదని ఆరోపిస్తూ బీజేపీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని, సమస్యలు ఉంటే పార్లమెంట్, చట్టసభల్లో చర్చించి ప్రజాస్వామ్యబద్ధంగా పరిష్కారం కనుగొనాలని సూచించారు. నిరసనల పేరుతో ఉద్రిక్త పరిస్థితులు సృష్టించడం సమర్థనీయం కాదని అభిప్రాయపడ్డారు. భారతీయ జనతా పార్టీ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రజాస్వామ్యబద్ధంగా దేశానికి సేవ చేస్తోందని, దేశ సమైక్యత, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గమనిక: పై వార్తలో పేర్కొన్న ఆరోపణలు, వ్యాఖ్యలు బీజేపీ నాయకులు చేసిన ప్రకటనల ఆధారంగా మాత్రమే ప్రచురించబడ్డాయి. వాటిపై సంబంధిత పక్షం స్పందన ఇందులో పొందుపరచబడలేదు.

## చందుర్తి మండలం మూడపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనుల పరిశీలన

-ప్రణాళిక ప్రకారం నిర్మాణ పనులు పూర్తి చేయాల్ని
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్న్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 22, తెలంగాణ పత్రిక

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చందుర్తి మండలం మూడపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. నిర్మాణ మ్యాప్ పరిశీలించి..ఏ ఏ నిర్మాణాలు ఎక్కడ చేస్తారో అడిగి తెలుసుకున్నారు. ఎప్పటిలోగా పూర్తి అవుతుందని ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కూలీల సంఖ్యను పెంచి.. పనుల్లో వేగం పెంచాలని సూచించారు.

**మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్**

మూడపల్లిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం ఆవరణ లో వన మహోత్సవం కింద జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మొక్కలు నాటారు. ఏ ఏ మొక్కలు.. ఎన్ని నాటుతున్నారు? అని ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మహోత్సవం కింద లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని, ప్రతి మొక్కను సంరక్షించాలని పిలుపు నిచ్చారు. ప్రతి ప్రభుత్వ శాఖ తమ లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, తహసిల్దార్ భూపతి, ఎంపీడీఓ రాధ, సర్పంచ్ మల్లీశ్వరి, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గణితం భయం కాదు... భావనల పండుగ

-పరివర్తనాత్మక బోధనతో విద్యార్థుల్లో గణిత నైపుణ్యాల వికాసం
-సిద్ధిపేట డైట్‌లో గణిత ఉపాధ్యాయుల సేవాకాల సమగ్ర శిక్షణ కార్యక్రమం





సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జూలై 22 (తెలంగాణ పత్రిక):

గణితం అనేది కేవలం సంఖ్యలు, సూత్రాలు, లెక్కల సమాహారం మాత్రమే కాదని, అది విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, విశ్లేషణాత్మక దృక్పథం, సమస్యా పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే శక్తివంతమైన సాధనమని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు, కోర్స్ డైరెక్టర్ కరీమొద్దీన్ పేర్కొన్నారు. విద్యార్థులు గణితాన్ని భయపడకుండా ఆసక్తితో నేర్చుకునే వాతావరణాన్ని ఉపాధ్యాయులే సృష్టించగలరని చెప్పారు. అందుకు ఉపాధ్యాయులు కాలానుగుణంగా తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచు కోవడం అత్యంత అవసరమని అన్నారు. సిద్ధిపేటలోని ఉపాధ్యాయ శిక్షణ పరిశోధన కేంద్రం(టీటీఆర్సీ)లో నిర్వహించిన "గణిత ఉపాధ్యాయుల సేవాకాల సమగ్ర శిక్షణ కార్యక్రమం -- పరివర్తనాత్మక తరగతి గది బోధనా పద్ధతుల ద్వారా నాణ్యమైన అభ్యాసం" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కరీమొద్దీన్ మాట్లాడుతూ విద్యా రంగంలో చోటుచేసుకుంటున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా తమ బోధనా విధానాల్లో సృజనాత్మకతను, సాంకేతిక పరిజ్ఞానాన్ని, వినూత్న పద్ధతులను మేళవించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలను కంఠస్థం చేయడం కాకుండా వాటి వెనుక ఉన్న భావనలను అర్థం చేసుకుని నిజ జీవిత పరిస్థితుల్లో వాటిని అన్వయించ గలిగే స్థాయికి చేరుకోవడమే నాణ్యమైన విద్య లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత తరగతి గదుల్లో గణిత బోధనను మరింత జీవంతో నింపేందుకు కార్యకలాపాల ఆధారిత అభ్యాసం, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, సమూహ చర్చలు, సమస్యా పరిష్కార పద్ధతులు, డిజిటల్ సాధనాల వినియోగం వంటి అంశాలను సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు. విద్యార్థులు ప్రశ్నించేలా, ఆలోచించేలా, పరిశోధించేలా చేసే బోధనే నిజమైన బోధన అని పేర్కొన్నారు. ఈ శిక్షణలో గణిత బోధనలో ఎదురవుతున్న సవాళ్లు, అభ్యాస ఫలితాల సాధన, భావనల స్పష్టీకరణ, నిరంతర సమగ్ర మూల్యాంకనం, విద్యార్థుల అభ్యాస లోపాల గుర్తింపు, వాటి నివారణకు అనుసరించాల్సిన వ్యూహాలు, సాంకేతిక ఆధారిత బోధన, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్) వినియోగం, గణితాన్ని రోజువారీ జీవితంతో అనుసంధానించే పద్ధతులపై విస్తృతంగా చర్చించారు. శిక్షణలో భాగంగా తరగతి గదిలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచే అనేక వినూత్న బోధనా నమూనాలను ప్రదర్శించారు. గణితాన్ని ఆటల రూపంలో, కథల రూపంలో, కార్యకలాపాల రూపంలో బోధించడం ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించవచ్చని రిసోర్స్ పర్సన్లు వివరించారు. విద్యార్థుల అభ్యాసాన్ని అంచనా వేయడంలో సంప్రదాయ పరీక్షలతో పాటు ప్రత్యామ్నాయ మూల్యాంకన పద్ధతులను కూడా ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంటేరు సత్యనారాయణ రెడ్డి, ఇటిక్యాల శ్రీనివాస్, పన్యాల అశోక్ రెడ్డి, సుభాష్ చంద్రారెడ్డి, ఎర్ర భాస్కర్, పయ్యావుల వెంకటేశ్వర్, నోముల చంద్రారెడ్డి, సతీశ్ కుమార్, జీవన్ తదితరులు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించి గణిత బోధనలో ఆధునిక విధానాలు, భావనాత్మక అభ్యాసం, అభ్యాస ఫలితాల ఆధారిత ప్రణాళిక, విద్యార్థి కేంద్రిత బోధన, సాంకేతికత వినియోగం తదితర అంశాలపై ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేశారు. జిల్లాలోని పలు పాఠశాలల నుంచి హాజరైన గణిత ఉపాధ్యాయులు శిక్షణలో చురుకుగా పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడం, అభ్యాస ఫలితాలను మెరుగుపరచడం, గణితాన్ని సులభతరం చేయడం కోసం ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని గణిత ఉపాధ్యాయులు మల్లోజ్వల చంద్రశేఖర శర్మ, మేఘమాల, చంటిబాబు, అభిప్రాయపడ్డారు. "ఉపాధ్యాయుడు మారితే తరగతి గది మారుతుంది... తరగతి గది మారితే విద్యార్థి మారుతాడు... విద్యార్థి మారితే సమాజం మారుతుంది" అనే సందేశంతో ముగిసిన ఈ శిక్షణ కార్యక్రమం, జిల్లాలో గణిత బోధన నాణ్యతను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ఒక కీలక అడుగుగా నిలిచింది.

## చందుర్తి మండలం మల్యాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 22, తెలంగాణ పత్రిక





ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలువు నిచ్చారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పులి పద్మ, పీసరి శిరీష కు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనులు ఎప్పుడు మొదలు పెట్టారు? ఫోటోలు ఆన్లైన్లో అప్ లోడ్ చేస్తున్నారా? రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుందా అని ఆరా తీశారు. ఎప్పటిలోగా ఇండ్లు పూర్తి చేస్తారో అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకొని.. తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి.. లబ్ధిదారుల ఇబ్బందులు దూరం చేయాలని ఆదేశించారు.

**బోర్ వెల్ రీచార్జ్ పనులకు శ్రీకారం**

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని కమ్యూనిటీ హాల్ వద్ద బోర్ వెల్ రీచార్జ్ పనులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శ్రీకారం చుట్టారు. బోర్ వెల్ రీచార్జ్ పనుల విస్తీర్ణం, దానిలో ఏ ఏ మెటీరియల్ ఎంత వేయాలి? తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో తెలంగాణ జలసిరి కింద నీటి సంరక్షణ పనులు ముమ్మరంగా చేయించాలని ఆదేశించారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీకి నిర్ణయించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక ప్రకారం పనులు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, తహసీల్దార్ భూపతి, ఎంపీడీఓ రాధ సర్పంచ్ శారద తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నీట్ పరీక్ష పత్రాలు అమ్ముకున్నది

- కేంద్ర మంత్రి వెంటనే రాజీనామా చేయాలి
- ప్రధాని మోదీ, కేంద్రమంత్రుల దిష్టిబొమ్మ దగ్ధం
- ఏఎంసీ చైర్మన్లు మీసం మహేందర్ యాదవ్, దేవులపల్లి యాదగిరి



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జూలై 22 (తెలంగాణ పత్రిక):

లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రప్రభుత్వం ఆడుకుంటూ నీట్ పరీక్షా పత్రాలను అమ్ముకుంటుందని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసిన విద్యార్థులపై దాడులు చేయడం సిగ్గు చేటని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ మండిపడ్డారు. విపక్ష నేత రాహుల్ గాంధీపై ఢిల్లీలో జరిగిన దాడిని నిరసిస్తూ బుధవారం చిన్నకోడూరులో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, ధర్మేంద్ర ప్రదాన్ చిత్రపటాలను ఊరేగించి దగ్ధం చేశారు. ఈసందర్భంగా నంగునూరు ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరితో కలిసి ఆయన మాట్లాడుతూ దేశ రాజదానిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణ రహితంగా లాఠీ చార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారం అడ్డుపెట్టుకుని విద్యార్థులు, విపక్ష నేతలపై పోలీసులచే లాఠీ చార్జ్ చేయడం సరికాదన్నారు. విద్యార్థులను, ప్రజలను ఎలక్షన్స్ వస్తేనే బీజేపీ కి రాముడు మతం అన్నీ గుర్తువస్తాయని. అదే రాముడి గుడిని దోచుకున్న ఘనత వాళ్ళది అని ఏద్దేవా చేసారు. హనుమంతుడు అతిబలవంతుడు అయిన దేవుడ్ని రాజకీయాలకు వాడుకుంటూ ర్యాలీలల్లో గంతులు వేయించడం హేయమైన చర్య అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రిని వెంటనే బర్త్ రఫ్ చేయడంతో పాటు అన్ని తప్పులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చెయ్యాలని. డిమాండ్ చేశారు. ఈ అరాచకాలు ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో బీజేపీ నాయకులను గ్రామాల్లో కూడా తిరగనివ్వం అని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంద శ్రీకాంత్, అల్లీపూర్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు హరీ బాబు, జయంత్, యాదగిరి అంతగిరి చంద్రశేఖర్, ఉడుత జయంత్, బత్తిని గణేష్, గొట్టిపర్తి చందు, పర్శరం, చిక్కుడు అనిల్, కాల్వ జగన్, అజయ్, ముత్యం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# నీట్ పేపర్ లీకేజీ పట్ల కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం

-ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం
-హాజరైన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
-విద్యార్థుల భవిష్యత్ నాశనం చేస్తున్న బిజెపి - అసెంబ్లీ అధ్యక్షుడు మదాసి శ్రీధర్
-రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టుపై యూత్ కాంగ్రెస్ శ్రేణుల మండిపాటు
-కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్





ఆత్మకూర్: జులై 22, (తెలంగాణ పత్రిక):

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పరకాల నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన జ్వాలలు మిన్నంటాయి. నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు మరియు కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టిన నిరుద్యోగ యువతపై పోలీసులు ఉక్కుపాదం మోపడాన్ని తీవ్రంగా ఖండించారు. యువత , రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రధాని నివాసం ముట్టడికి పిలుపునిచ్చిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీలతో పాటు పలువురు కాంగ్రెస్ ఎంపీలను అక్రమంగా అరెస్టు చేయడం బీజేపీ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్,యూత్ కాంగ్రెస్ పరకాల ఉపధ్యక్షులు శ్రీరామ్,ఉస్మాన్,శ్రవణ్, మండలాల అధ్యక్షులు తనుగుల సందీప్, నల్ల సుధాకర్,కృష్ణ కాంత్,అప్పం కుమారస్వామి, యూత్ నాయకులు కొక్కారకొండ కిరణ్,పిట్టల రాజకుమార్, ఖాసీం, కరీం, షరీఫ్,రాఘవ, వెంకటేష్, నరేష్, ప్రశాంత్,మురళి, శ్రవణ్ యూత్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నూతన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలి

-రైతులతో కలిసి హైకోర్టును ఆశ్రయిస్తాం
-భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్
-ఇబ్రహీంపట్నం ఏసీపీ,యాచారం సీఐ,ఎస్ ఐ లు పలు సమస్యలు తెలుసుకొని కృషి చేస్తామని హామీ
-మూడవ రోజు సంఘీభావం తెలిపిన గ్రామ ప్రజలు వార్డ్ మెంబర్లు యువకులు వచ్చి





రంగా రెడ్డి జూలై 22 (తెలంగాణ పత్రిక):-

నూతన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలని,రైతులతో కలిసి హైకోర్టును ఆశ్రయిస్తాం అని భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా,యాచారం మండలం,మొండిగౌరెల్లి గ్రామంలో ప్రతిపాదిత పారిశ్రామిక పార్కు కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మూడవ రోజు నిరాహార దీక్ష ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ పారిశ్రామిక పార్కు కోసం సర్వే నెంబర్లు 19,68,127లలో మొత్తం 677.29 ఎకరాల భూమిని అధికారులు సర్వే చేశారని,అయితే ఆ సర్వేలో అనేక లోపాలు,అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు.రైతుల అభిప్రా యాలను పట్టించుకోకుండా,వారి హక్కులను కాలరాస్తూ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని మండిపడ్డారు.నిరాహార దీక్షలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ,రైతుల ప్రాణాధారమైన భూములను ప్రభుత్వం తీసుకుంటే అందుకు తగిన న్యాయం చేయాలని,ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.పాత ధరల ప్రకారం పరిహారం నిర్ణయించడం రైతులకు తీవ్ర అన్యాయం అవుతుందని పేర్కొన్నారు.వాస్తవంగా రైతుల పేర్లపై ఉన్న రికార్డు భూమి ఎంత,రైతులు సంవత్సరాలుగా సాగు చేస్తున్న కబ్జా భూమి ఎంత అనే విషయాన్ని అధికారులు స్పష్టంగా వెల్లడించాలని కోరారు.సాగు చేస్తున్న భూములకు సరైన పరిహారం అందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే కబ్జాలో ఉన్న భూములకు పరిహారం చెల్లింపుపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదని,దీనిపై వెంటనే స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.భూ సేకరణలో ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఏడీ సర్వేయర్ ఆధ్వర్యంలో రీ-సర్వే నిర్వహించాలని కోరారు.భూ సేకరణ మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని,రికార్డు భూములు,కబ్జా భూములకు సంబంధించిన పరిహార చెక్కులను ఒకేసారి పంపిణీ చేయాలని అన్నారు.రైతుల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుందని,రైతులకు న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమం ఆగదని అధికారులు రాజకీయ నాయకులు, భూ కబ్జాదారుల ప్రయోజనాలను కాకుండా రైతుల ప్రయోజనాలను కాపాడాలి. రైతుల ఆవేదనను ప్రభుత్వం వెంటనే గుర్తించి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలి అని ఈ సందర్భంగా ప్రవీణ్ అన్నారు.రైతులకు న్యాయం జరిగే వరకు ఈ దీక్ష కొనసాగిస్తూనే ఉంటామని అన్నారు.

## వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరిలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

-భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలి
-వివరాలు పక్కాగా నమోదు చేయాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 22, తెలంగాణ పత్రిక

భూ భారతి కింద భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరిలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో భూముల రీ సర్వే పనులు కొనసాగుతుండగా, బుధవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే యంత్రంతో వివరాలు ఎలా తీసుకుంటారో పరిశీలించి.. అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో సర్వే పై రైతులకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు. భూముల వివరాలను పూర్తి కచ్చితత్వంతో నమోదు చేయాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శి ఇతర అధికారులు సమన్వయంతో పనులు గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఏడీ సర్వే శ్రీనివాస్, తహసీల్దార్ జయంత్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

# రైతులకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ మెళకువలను వివరించాలి





-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్న్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 22, తెలంగాణ పత్రిక

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు క్షేత్ర స్థాయిలో మెళకువలను వివరించి, తక్కువ నీటితో సాగు అయ్యే ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులకు సూచించారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో బుధవారం పాల్గొన్న అనంతరం అక్కడికి వచ్చిన జిల్లెల్ల లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తాము చదువుకున్న శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను, మెళకువలను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. పుస్తకాల్లో నేర్చుకున్న విషయాలను కేవలం తరగతి గదులకే పరిమితం చేయకుండా, గ్రామాల్లో రైతులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవాలని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పరిష్కారాలను సూచించాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నందున రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రయోజనాలను, సాగు పద్ధతులను రైతులకు వివరించాలని అన్నారు.విత్తనాలను ఎప్పుడు విత్తాలి, తక్కువ నీటిని సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలను రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక గ్రామాన్ని లేదా కొంతమంది రైతులను ఎంపిక చేసుకుని అవగాహన కల్పించాలను కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆళ్లపల్లిలో 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

-పరికరాలు అన్ని సిద్ధంగా ఉన్నాయన్న జిల్లా సమన్యాయకర్త సతీష్



ఆళ్లపల్లి జూలై 22( తెలంగాణ పత్రిక)

ఆళ్లపల్లి ప్రజలకు అత్యవసర సమయంలో ప్రాణాదారంగా నిలిచే 108 అంబులెన్స్ సేవల పనితీరును పరిశీలించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమన్వయకర్త సతీష్ బుధవారం ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న 108 అంబులెన్స్ వాహనాన్ని ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనంలో రక్తపోటు పరికరం, స్టెతస్కోప్, గ్లూకోమీటర్, డిజిటల్ థర్మామీటర్, గుండెపోటు బాధితులకు ఉపయోగపడే ాజుణ పరికరం, ఆక్సిజన్ సిలిండర్ వంటి అత్యవసర వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని నిర్ధారించారు. అలాగే రోడ్డు ప్రమాద బాధితుల కోసం స్ట్రెచర్, స్కూప్ స్ట్రెచర్, స్పైనల్ బోర్డ్, వీల్ చైర్, పురుగుల మందు తాగిన వారి చికిత్సకు సెక్షన్ ఆపరేటర్ పరికరాలు సైతం సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికతలో భాగంగా ప్రతి అంబులెన్స్‌లో ఉూతో అనుసంధానించిన ట్యాబ్, గ్రామాల వారీగా రూట్ మ్యాప్ సదుపాయం ఉందని చెప్పారు. దీని వల్ల ఏ ప్రాంతంలోని రోగికైనా 10 నుంచి 15 నిమిషాల్లో చేరుకుని, గోల్డెన్ అవర్‌లో ఆస్పత్రికి తరలించడం సాధ్యమవుతుందన్నారు. ఆస్పత్రికి చేరేంత వరకు రోగికి అవసరమైన ప్రాథమిక చికిత్సను సిబ్బంది అందిస్తారని వివరించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ, వేసవి కాలంలో విరోచనాలు, వాంతులు, వడదెబ్బ వంటి వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 108 సేవలను ప్రజలు అవసరమైనప్పుడు మాత్రమే ఉపయోగించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో 24 గంటల పాటు అంబులెన్స్ సేవలు నిరంతరాయంగా అందేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, మెరుగైన సేవలు అందించాలని దిశానిర్దేశం చేశారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ఆళ్లపల్లి 108 అంబులెన్స్ పైలెట్లు పరమ సునీల్ కుమార్, పరమ ఆకాష్, జుమీ శ్రీహర్షి, భాగ్యమ్మతో పాటు జిల్లా వాహన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పోలీసుల లాఠీచార్జిని ఖండిస్తూ మిర్యాలగూడలో నిరసన ప్రదర్శన



మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 22:(తెలంగాణ పత్రిక):-

కాక్రోచ్ జనతాపార్టీ చలో పార్లమెంట్ ర్యాలీ సందర్భంగా జరిగిన పోలీసుల లాఠీచార్జిని నిరసిస్తూ మిర్యాలగూడ పట్టణంలో బుధవారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన స్థానిక అమరవీరుల స్తూపం దగ్గర నుండి సాగర్ రోడ్ తదితర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు 7కార్ మల్లేష్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో శాంతియుతంగా చేస్తున్న యువకులపై దాడి జరిపిన పోలీసు అధికారులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని విద్యార్థులను కోర్టులో హాజరు పరచాలని వారి డిమాండ్ చేశారు. దీంతో పాటుగా ఎన్టిఏ ను రద్దు చేయాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు,సీపీఐ(ఎం) వెంకటేశ్వర్లు, రవి నాయక్ బావండ్ల పాండు, మల్లు గౌతమ్ రెడ్డి, దేశి రామ్ వీర కోటిరెడ్డి టాప్రా నాయకులు, సత్యనారాయణరావు, రమణారెడ్డి, రమేష్ కేశవులు యుటిఎఫ్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు రామయ్య, నాగయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# పలుఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ ఇవ్వాలి

-మధిర రైల్వే స్టేషన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించి : సీపీఐ(ఎం)



మధిర, తెలంగాణ పత్రిక; జులై 22:
మధిర రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ మంజూరు చేయాలని సీపీఐ(ఎం) నాయకులు విజయవాడ డివిజన్ డీఆర్ఎం మోహిత్ సోనిక్య కువినతిపత్రం సమర్పించారు. అన్ని ప్లాట్‌ఫారమ్‌లపై శుద్ధి చేసిన తాగునీటి సౌకర్యం, ఎలక్ట్రానిక్ కోచ్ ఇండికేటర్ డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటు, కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే గౌతమి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, సింహపురి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, పద్మావతి ఎక్స్‌ప్రెస్‌తో పాటు ఇతర ప్రధాన రైళ్లకు మధిరలో హాల్ట్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శి పడకంటి మురళి, మందా సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు



మధిర, తెలంగాణ పత్రిక; జులై 22:
ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో బుధవారం ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ జి.శంకర్ ఆధ్వర్యంలో నూతన అడ్మిషన్లు 200 పైగా చేరినందుకు ప్రిన్సిపల్ ను, అధ్యాపకులను అభినందించారు. సీఎం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకం ఈనెల 24 నుండి పూర్తి స్థాయిలో అమలవుతున్న సందర్భంగా కళాశాల లో మౌలిక వసతులపై ఆరా తీసి , విద్యార్థినీ విద్యార్థులు వారు తినే పోషకాహారం అందరూ తినే విధంగా చూడాలని తెలియజేశారు. డిజిటల్ క్లాసులు , ప్రాక్టికల్ ల్యాబ్ లు వాటికి సంబంధించిన ఆన్లైన్ క్లాసులు అకాడమిక్ ఇయర్ ప్లాన్ ప్రకారం తీసుకోవాలని తెలియజేసినారు. ఈ రివ్యూ మీటింగ్ లో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక అధ్యాపకేత్ర బంధం పాల్గొని ఉన్నారు.

# మధిర ప్రాంతంలోనే ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలి

-మహాత్మా గాంధీ శాంతి సేన



మధిర, తెలంగాణ పత్రిక; జులై 22:
రాష్ట్ర ప్రభుత్వం మధిర ప్రాంతంలో ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేయడం అభినందనీయమని మహాత్మగాంధీ శాంతి సేన సభ్యులు అన్నారు. మధిర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకు వెళుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి మహాత్మా గాంధీ శాంతి సేన ధన్యవాదములు తెలియజేస్తుంది. అలాగే ఈ ఇంజనీరింగ్ కళాశాలను రెండు రాష్ట్రాల సరిహద్దు అయిన మధిర మండలం పరిధిలో ఏర్పాటు చేయాలని శాంతి సేన విజ్ఞప్తి చేస్తుంది. తద్వారా మధిర పట్టణం నియోజకవర్గం కేంద్రం మరింత పటిష్టమవుతుందని మహాత్మా గాంధీ శాంతి సేన అభిప్రాయపడుతుంది. ఈ ఈ సందర్భంగా మాట్లాడిన వారిలో మహాత్మా గాంధీ శాంతి సేన కన్వీనర్ మొగిలి శ్రీను, రావూరి వాసు బాబు, బొడ్డు సురేష్, కోనేటి సతీష్, రంజిత్ తదితరులు ఉన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన మధిర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు



మధిర, తెలంగాణ పత్రిక ;జులై 22:
లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీని ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమం సందర్భంగా పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు.అలాంటి హక్కును కాలరాస్తూ ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను అణచివేసే ప్రయత్నమేనని విమర్శించారు. దేశంలోని యువత, విద్యార్థులు, రైతులు, నిరుద్యోగులు, సామాన్య ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ పై ఇటువంటి చర్యలు చేపట్టడం ద్వారా ప్రజల గొంతును ఎవరూ మూయలేరని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు ధోరణిని విడనాడి, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని, ప్రతిపక్ష నాయకులపై వేధింపులు,అక్రమ అరెస్టులు వంటి చర్యలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విభిన్న అభిప్రాయాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని,ప్రజల స్వేచ్ఛా హక్కులను హరించే చర్యలు దేశ ప్రజాస్వామ్యానికి హానికరమని పేర్కొన్నారు.

# మధిర మున్సిపాలిటీలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం"

-ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి హానికరమని ప్రకటనకే పరిమితమైన మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు..
-మధిరలోని ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వాడకంపై చర్యలు మాత్రం శూన్యం..




మధిర, తెలంగాణ పత్రిక; జులై 22:
మధిర మున్సిపాలిటీ పరిధిలోని ప్లాస్టిక్, ప్లాస్టిక్ కవర్ల వినియోగం రోజురోజుకు విచ్చలవిడిగా కొనసాగుతున్న కూడా మున్సిపల్ అధికారులు కానీ ప్రజాప్రతినిధులు గాని ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు. ఏదో ప్రభుత్వం మొక్కుబడిగా నిర్వహించే కార్యక్రమంలో ప్రకటనలకే పరిమితం అవుతున్నారే కానీ నిజంగా ఎటువంటి ప్లాస్టిక్ నియంతరణ పర్యవేక్షణ కూడా మధిర ప్రాంతంలో లేదని పర్యావరణ ప్రేమికులు తెలియజేస్తున్నా విచ్చలవిడిగా పలు కిరాణా దుకాణాలలో, మాల్లో, షాప్స్ లో ఇతరేతర వ్యాపార సముదాయాలలో భారీగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం కొనసాగుతుంది. ఈ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రణించవలసిన అధికారులు మాత్రం ఎప్పుడు ఎక్కడ ఉంటారో కూడా తెలియని పరిస్థితి,ఇలా ఎప్పుడైనా వార్తలు వస్తే తూతూ మంత్రంగా తనిఖీలు అంటూ ఏమీ తెలియని అమాయకులకు ఫైన్ వేసి చేతులు దులుపుకుంటున్న అధికారుల తీరుపై ప్రజలు విసుగు చెందుతున్నారు..మధిరలో ఇష్టం వచ్చినట్లుగా ఫ్లెక్సీలు, ప్లాస్టిక్కు వాడుతున్న కూడా ఎటువంటి నిషేధం లేదు. దీనిపై మధిర పట్టణ కమిషనర్ స్పందించి ప్లాస్టిక్, ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నియంత్రించే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మధిర మొత్తం ప్లాస్టిక్ మయం అవ్వడం ఖాయమని విశ్లేషకులు తెలియజేస్తున్నారు .ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ప్లాస్టిక్ వినియోగంపై అవగాహనతో పాటు చర్యలు తీసుకోవాలని మధిర ప్రాంత ప్రజలు పర్యావరణ ప్రేమికుల కోరుతున్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలను ఎలా నిర్ణయిస్తారు..? ఎవరు ఫిక్స్ చేస్తారు..?
# ఎవరికీ తెలియని అసలు లెక్కలివే

తెలంగాణ పత్రిక ప్రతినిధి
పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవల పెరిగాయి. రూ. 7.50 మేర కేంద్ర ప్రభుత్వం పెంచింది. అయితే త్వరలో మరోసారి పెరుగుతాయనే వార్తలు వస్తున్నాయి. ఇది ఇలా ఉంచితే.. పెట్రోల్, డీజిల్ ధరలను ఎలా నిర్ణయిస్తారు.. ఎవరు నిర్ణయిస్తారు అనే ప్రశ్నలు చాలామందిలో ఉంటాయి హర్మూజ్ జలసంధి మళ్లీ మూసుకుంది. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు అలాగే కొనసాగుతున్నాయి. శాంతి ఒప్పందాన్ని పక్కన పెట్టి రెండు దేశాలు మళ్లీ యుద్ధానికి దిగడంతో పరిస్థితులు ఎప్పుడు మెరుగుపడతాయనే దానిపై ఎలాంటి స్పష్టత లేదు. దీంతో ముడి చమురు ధరలు మళ్లీ పెరుగుతుండగా.. పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరుగుతాయనే చర్చ ఊపందుకుంది. ముడి చమురు నుంచే పెట్రోల్, డీజిల్ తయారుచేస్తారు. దాని ధర పెరిగితే ఇంధన ధరలు పెరుగుతాయి. అయితే ఈ ప్రభావం భారతదేశంలో వెంటనే కనిపించదు. దీని వెనుక అనేక కారణాలు అనేవి ఉన్నాయి. వాటి వివరాలు ఇప్పుడు చూద్దాం.ఖర్చుల ఆధారంగా లెక్కింపు.. భారతదేశం ఎక్కువగా ముడి చమురును డాలర్లలో దిగుమతి చేసుకుంటుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ బలహీనపడితే.. దిగుమతుల విలువ పెరుగుతుంది. ఇలాంటి సందర్భంలో ముడి చమురు చౌకగా లభించినా.. ఇంధన ధరలు తగ్గవు. ధరలను నిర్ణయించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఇక ముడి చమురు ద్వారా పెట్రోల్, డీజిల్ తయారీకి రీఫైనరీలకు కొంత ఖర్చు అవుతుంది. రిఫైనరీల నుండి దేశవ్యాప్తంగా ఉన్న డిపోలు, పెట్రోల్ పంపులకు ఇంధనాన్ని సరఫరా చేసేందుకు రవాణా ఖర్చులు అవుతాయి. ఇక చమురు మార్కెటింగ్ కంపెనీల మార్జిన్లు, డీలర్ కమిషన్లను పరిగణలోకి తీసుకుని ధరలను నిర్ణయిస్తారు. పెట్రోల్ పంపు ఆపరేటర్లు అమ్మే ప్రతి లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఒక స్థిరమైన కమీషన్ అందుతుంది. వినియోగదారుడు చెల్లిస్తే ధరలో దీనిని కలుపుతారుదకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం ఇక కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తుంది. ఇక రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా వ్యాట్, ఇతర పన్నులు విధిస్తాయి. ప్రతి రాష్ట్రం స్వంత వ్యాట, ఇతర స్థానిక పన్నులను విధిస్తుంది. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు రాష్ట్రాలను బట్టి మారుతూ ఉంటాయి. ఇక ముడి చమురు సెస్, కస్టమ్స్ సుంకాలు, ఐజీఎస్టీ, సీజీఎస్టీ, రాయల్టీలు, ఇతర రుసుములు ధరలను నిర్ణయించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. వీటి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం లభిస్తుంది. అయితే ముడిచమురు ధరలు తగ్గినప్పటికీ, పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గవు. ఎందుకంటే ప్రభుత్వం, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు కేవలం అంతర్జాతీయ ధరలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవు. పన్నులు, రూపాయి విలువ, గతంలో కొనుగోలు చేసిన ఖరీదైన ముడిచమురు నిల్వలు, శుద్ధి ఖర్చులు, ప్రపంచ అనిశ్చితులను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. మరికొన్నిసార్లు చమురు కంపెనీలు పాత నిల్వలు అయిపోయే వరకు వేచి ఉంటాయి. అందువల్ల ధరలు వెంటనే తగ్గవు. కేంద్ర ప్రభుత్వ ఆయిల్ కంపెనీలు వీటిని పరిగణలోకి తీసుకుని ధరలు నిర్ణయిస్తాయి.

# నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి: ఎస్ఎఫ్ఐ నిరసన




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 22, తెలంగాణ పత్రిక
నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఎన్‌టిఏను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా విధానాలు దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రాసిన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై టియర్ గ్యాస్, వాటర్ కెనాన్లు, రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించి లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని ఖండించారు.నిరసనలో గాయపడిన విద్యార్థులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిని అణచివేయడానికి ప్రయత్నించడం దురదృష్టకరమని అన్నారు. నీట్ పరీక్షలను ఎన్‌టిఏ ద్వారా కేంద్రీకృతంగా నిర్వహించడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, పరీక్షల నిర్వహణ అధికారాన్ని రాష్ట్రాలకు అప్పగించాలని, ఎన్‌టిఏను రద్దు చేసి పారదర్శకమైన, విద్యార్థి అనుకూల వ్యవస్థను అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తప్పించాలని, విద్యార్థుల డిమాండ్లను పరిష్కరించాలని, లేకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రషీద్, రిషి, మనోజ్, భువనేశ్వర్, నిఖిల్, చందు, చరణ్, అరుణ్, వినయ్, శ్రీశంక్, లవేశ్వర్, సాయి, తౌహీద్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143